ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 01, అక్టోబర్ 2023 | 16 పేజీలు




# అడ్డుకోవాలా..?
# అడ్డంగా తొక్కాలా

## మీరు చేసిన మోసాలకు, దగాలకు మిమ్మల్ని ప్రజలు ఏం చేయాలి

- కాంగ్రెస్ నేతలపై కేటీఆర్ ఫైర్
- వారెంటీ లేని పార్టీ గ్యారెంటీ కార్డులంటుంది
- అభివృద్ధి చేసుకుందామా... ఆగమవుదామా..
- ప్రజలే తేల్చుకోవాలి
- కర్ణాటక డబ్బులతో గెలవాలని కాంగ్రెస్ కలలు కంటుంది
- వాళ్ల డబ్బులు తీసుకోండి.. ఓటు మాత్రం కారుకు వేయండి
- ఎన్‌టిఆర్ శిష్యుడిగా కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారు
- మాకు రాముడైనా, కృష్ణుడైనా ఎన్‌టిఆర్ మాత్రమే
- రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్
- జిల్లాలో రూ.1470 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

ఈ రోజు ఖమ్మం పర్యటనకు వస్తున్న నన్ను అడ్డుకోవాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారట.. ఎందుకని మా మంత్రి అజయ్‌ని అడిగితే ఇచ్చిన హామీలేవో మనం నెరవేర్చలేదట అని అన్నారు. ఒక వేళ ఒకటి రెండు నెరవేర్చాల్సిన హామీలు ఏమైనా ఉంటే అడగడానికి ప్రజాస్వామ్య పద్ధతులున్నాయి.. వేదికలున్నాయి... ఇలా అడ్డుకోవడం ఏమిటి? అడ్డుకోవడమే పరిష్కారం అయితే ఆరు దశాబ్దాలు అధికారంలో ఉండి మీరు నెరవేర్చలేని హామీలెన్నో మా నెత్తిన వేసిన మిమ్మల్ని ప్రజలు అడ్డుకోవాలా? అడ్డంగా తొక్కాలా? అని మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా నగరంలో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఆయన కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో పాల్గొని ప్రసంగించారు.

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

2వ పేజీలో...





2 లో..

# ప్రతి దళితుడికీ..
# దళిత బంధు

- కాంగ్రెస్ చచ్చిన పీనుగతో సమానం
- వారంటీలేని కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులను నమ్మొద్దు
- సత్తుపల్లి సభలో మంత్రి కేటీఆర్

సత్తుపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి దళితుడికీ దళితబంధు అందజేస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గంలో దళితులందరికీ ఈ పథకం లో భాగస్వాములను చేస్తున్నట్లు ప్రకటించారు. మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలాన్ని కూడా దళితబంధు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని 11 సార్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆనాడు పేద ప్రజలను పట్టించుకోకుండా స్కామ్‌ల పేరుతో కుంభ కోణాలు చేసి దోచుకున్నారని ఐటి, పురపాలకశాఖ మాత్యులు కె. తారక రామారావు ఆ పార్టీపై మండి పడ్డారు. 150 సంవత్సరాల క్రితం పుట్టిన పార్టీ చచ్చిపోయిన ఏనుగులా ఉన్న ఆ పార్టీ నేడు వారంటీ లేని 6 గ్యారెంటీ పథకాలు పెట్టి మీ ముందుకు వస్తున్నారని, అలాంటి వారి మాటలు

## భారీ వర్షంతో కేటీఆర్ ..
# భద్రాద్రి పర్యటన రద్దు



- బీఆర్ఎస్ క్యాడర్‌లో నిరుత్సాహం
- ఆగిన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు
- మంత్రి పర్యటన బందోబస్తులో అపశృతి
- మహిళా కానిస్టేబుల్ మృతి
- సంతాపం తెలిపిన పలువురు ప్రజాప్రతినిధులు
- శ్రీదేవి మృతికి ప్రభుత్వమే కారణమంటున్న ప్రజాసంఘాలు

భద్రాచలం, ప్రభాతవార్త :

భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కే.తారకరామారావు ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మధ్యాహ్నం 12.30 నిమిషాలకు భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. అయితే పర్యటనకు కొద్ది నిమిషాల ముందు భద్రాచలంలో భారీ వర్షం కురవడంతో వాతావరణం అనుకూలించక మంత్రి పర్యటన భద్రాచలం పర్యటన రద్దు అయ్యినట్లుగా జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా భద్రాచలం పలు అభివృద్ధి






2వ పేజీలో...

# ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురి మృతి
- ప్రాణాలతో పోరాడుతున్న మరో చిన్నారి
- కుటుంబంలో తీవ్ర విషాదం

ఖమ్మంరూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దంపతులతో పాటు చిన్నారి మృతిచెందారు. మరో చిన్నారి ప్రాణాలతో పోరాడుతోంది.



2లో...

# అడ్డుకోవాలా? అడ్డంగా తొక్కాలా?

(మొదటి పేజీ తరువాయి..)

ఆరు దశాబ్దాల పాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ చేసిన దగా, మోసాలను ప్రజలెప్పటికీ మరువరని అన్నారు. విద్యుత్ కోతలు, ఎరువుల కొరతలు, తాగు, సాగునీటి కష్టాలకు కారణమైన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ కార్డుల పేరుతో ముందుకొస్తుందని అన్నారు. వారెంటీ లేని పార్టీ ఇచ్చే గ్యారంటీని ప్రజలెప్పుడూ విశ్వసించలేరని స్పష్టం చేశారు. ఇటువంటి కాంగ్రెస్ పార్టీ పచ్చని తెలంగాణను ఆగం చేయడానికి ముందుకు వస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగస్వాములముదామో... ఆగమవుదామో ప్రజలే తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు కాంగ్రెస్ నాయకులు కర్ణాటక డబ్బు మూటలతో గెలవాలని కలలు కంటున్నారని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చే డబ్బులు తీసుకుని ఓట్లు మాత్రం కారు గుర్తుకు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలో జరిగిన అభివృద్ధి నివేదికను మంత్రి కేటీఆర్ ప్రజలకు వివరించారు.

### ఎన్‌టిఆర్ శిష్యుడిగా కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారు

రాముడైనా, కృష్ణుడైనా ఎలా ఉంటాడో తెలియదు. మాకు రాముడైనా, కృష్ణుడైనా నటసార్వభౌమ నందమూరి తారక రామారావేనని మంత్రి కేటీఆర్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.71 లక్షలతో నిర్మించిన స్పోర్ట్స్ పార్క్ (టర్ఫ్ కోర్టు)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ...ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ఇటువంటి సువర్ణవేదికను ఏర్పాటు చేసిన మంత్రి పువ్వాడకు ధన్యవాదులు తెలియజేస్తున్నానని అన్నారు. నాకు తారక రామారావు అనే పేరు ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తెలుగు జాతి కీర్తిని నాడు ఎన్‌టిఆర్ దేశానికి చాటితే, తెలంగాణ అస్తిత్వం, పౌరుషాన్ని కేసీఆర్ దేశానికి రుచి చూపించారని అన్నారు. రాజకీయంగా ఎన్‌టిఆర్ సాధించలేకపోయిన హ్యాట్రిక్‌ను ఆయన శిష్యుడిగా సిఎం కేసీఆర్ సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

### రూ.1470 కోట్ల పనులకు శ్రీకారం

ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాపై వరాల వర్షం కురిపించింది. గతంలో పూర్తయిన పథకాల ప్రారంభోత్సవాలతో పాటు మరో వెయ్యి కోట్లతో నూతన అభివృద్ధి పథకాల శంకుస్థాపనకు శ్రీకారం చుట్టింది. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన కేటీఆర్ ఖమ్మంలో రూ.1370 కోట్ల పనులకు, సత్తుపల్లిలో రూ.120 కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఖమ్మం వీడీవోస్ కాలనీ నందు రూ.8.54 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌ను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి కేటీఆర్ ప్రారంభించారు. కాల్వొడ్డు వద్ద రూ.690.52 కోట్లతో మున్నేరు ఆర్‌సీసీ రక్షణ గోడల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మున్నేరు వద్ద రూ.180 కోట్లతో నిర్మించనున్న కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గట్టయ్య సెంటర్ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నందు ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇటీవల మంత్రి కేటీఆర్ మంజూరు టీయూఎఫ్‌ఐడీసీ నిధులు రూ.100కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై రూ.1.37 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ పార్క్‌ను మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్‌కుమార్‌లు ప్రారంభించారు. రూ.10కోట్లతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.2.49 కోట్లతో నిర్మించనున్న అమృత్ 2.0 అండర్ గ్రౌండ్ (యూజీడీ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 20వ డివిజన్ ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల రోడ్డు నందు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.71 లక్షలతో నిర్మించిన స్పోర్ట్స్ పార్క్ (టర్ఫ్ కోర్టు)ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధిరెడ్డి, ఎమ్మెల్సీ తాత మధు, కలెక్టర్ వీ.పీ.గౌతమ్, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ దోరెపల్లి శ్వేత, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అడుగడుగునా అరెస్టులు

కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీల నేతలను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేటీఆర్‌ను అడ్డుకుంటామని పలు పార్టీలు ముందుగానే ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఎంఎల్ న్యూడెమొక్రసీ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ముఖ్య నాయకులను గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ నేపథ్యంలో పోలీసుల అత్యుత్సాహం సామాన్య ప్రజానీకానికి కూడా ఇబ్బందులను తెచ్చిపెట్టింది. వైరా నియోజకవర్గం గుబ్బగుర్తిలో పామాయిల్ ఫ్యాక్టరీకి కేటీఆర్ శంకుస్థాపన చేయగా ఉదయం నుండే ఆ ప్రాంత రైతులను వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేయడంతో సర్వత్రా నిరసనలు వ్యక్తం అయ్యాయి.

# కేటీఆర్ భద్రాద్రి పర్యటన రద్దు

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమాల ప్రారంభానికి వస్తున్న మంత్రి కేటీఆర్ కోసం బీఆర్ఎస్ స్థానిక నాయకులు, నియోజకవర్గ అభ్యర్థి భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. కేటీఆర్ రాకతో ఇటు భద్రాద్రి నియోజకవర్గ ప్రజల్లోను, అటు పార్టీ క్యాడర్‌లోను అనూహ్య స్పందన వస్తుందని ఆశించిన పార్టీ నాయకులకు అకాల వర్షం నిరాశను మిగిల్చింది. మంత్రి పర్యటన రద్దు అయ్యిందని తెలియడంతో ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు ఎప్పుడు ప్రారంభిస్తారో .. లేక ఆగిపోతాయా అని స్థానిక ప్రజలు ప్రశ్నార్థకంలో ఉన్నారు. కేటీఆర్ పర్యటన ద్వారా భద్రాద్రి సమస్యలను తాను దృష్టికి తీసుకెళ్ళడానికి పట్టణ ప్రముఖులు సిద్ధమయ్యారు. కానీ విభజన నాటి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్న ఆశలపై నీళ్ళు చల్లినట్లు అయ్యింది. మంత్రి పర్యటనలో భాగంగా పోలీసులు ముందస్తుగా ప్రజాసంఘాల నాయకులను, ప్రతిపక్ష పార్టీ నాయకులను హౌస్ అరెస్టులు, మరికొంత మందిని భద్రాచలం చుట్టుపక్క పోలీసు స్టేషన్‌లకు తరలించి కేటీఆర్ పర్యటనలో అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు. కేటీఆర్ మొట్టమొదటి సారిగా ప్రభుత్వం తరుపున అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి విచ్చేస్తున్న తమ నాయకుడికి స్థానిక బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక ఆకర్షణగా భారీ కటౌట్‌లను ఏర్పాటు చేసి పట్టణ ప్రధాన రహదారులను గులాబీ మయంగా మార్చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వర్కింగ్ ప్రెసిడెంట్ పర్యటన రద్దు కావడంతో భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావుతో పాటు నాయకులు, నిరుత్సాహానికి గురయ్యారు. అంతేకాకుండా కాంగ్రెస్, ఇతర పార్టీల నుండి వందలాది సంఖ్యలో ప్రజలను మంత్రి చేతులమీదుగా బీఆర్ఎస్‌లో స్వాగతం పలికించాలని జిల్లా అధ్యక్షుడు చేసిన శ్రమ మంత్రి పర్యటన రద్దుతో నిరాశను మిగిల్చింది.

### -మహిళా కానిస్టేబుల్ మృతి

మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా బందోబస్తు కోసం వచ్చిన మహిళా కానిస్టేబుల్ శ్రీదేవి (40) ప్రమాదవశాత్తు డ్రైనేజీలో పడి మృతిచెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి భద్రాచలం విచ్చేస్తున్న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగమైన అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం భద్రాద్రికొత్తగూడెం జిల్లా వివిధ పోలీసు స్టేషన్‌ల నుండి సిబ్బందిని భద్రాచలంలో విధులు కేటాయించారు. అయితే ఈ పర్యటన కోసం బందోబస్తు కొరకు కొత్తగూడెం 1 టౌన్ పోలీసు స్టేషన్ నుండి వచ్చిన శ్రీదేవి అనే మహిళ కానిస్టేబుల్ విధులలో భాగంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయానికి సమీపంలో ఉన్న అన్నదాన సత్రం వద్ద వరద నీటిలో నడుస్తూ వస్తుండగా డ్రైనేజీని గుర్తించకపోవడంతో అందులో పడి మురికి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. సంఘటన తెలుసుకుని జిల్లా ఎస్పీ డా.వినీత్ ఆధ్వర్యంలో పోలీసు, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. అయినా శ్రీదేవి ఆచూకి లభించకపోవడంతో వర్షపు నీరు గోదావరి నదిలో కలిసే స్లూయిస్‌ల వద్ద గాలింపులు చేపట్టగా శ్రీదేవి విగత జీవిగా నీటిలో తేలియాడుతూ కనిపించింది. ఎన్‌టీఆర్ఎఫ్ బృందాల సహాయంతో స్లూయిస్‌ల నుండి బయటకు తీసి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శ్రీదేవి చనిపోయినట్లు డాక్టర్‌లు తెలియజేశారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అయితే శ్రీదేవి భర్త కూడా పోలీసు శాఖలోనే కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇట్టి విషాధ సంఘటన తెలుసుకున్న మంత్రి పర్యటనకు వచ్చిన జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎంపీ కవిత, నియోజకవర్గ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్పీ డా.వినీత్, ఏఎస్పీ పారితోష్ పంకజ్, పోలీసు సిబ్బంది తదితరులు శ్రీదేవి మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.

### -శ్రీదేవి మృతికి ప్రభుత్వమే కారణమంటున్న ప్రజాసంఘాలు

శ్రీదేవి మృతిపై ప్రజాసంఘాలు ఒక్కసారిగా ప్రభుత్వ అధికారుల తీరుపై కన్నెర్ర చేశాయి. సాక్షాత్తు శ్రీసీతారామచంద్రస్వామి అన్నదాన సత్రం సమీపంలో ఇట్టి సంఘటన జరగడంపై అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ సంఘటనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భద్రాచలం పట్టణంలో కురిసిన వర్షపు నీరు డ్రైనేజీల ద్వారా రామాలయ సమీపంలోని స్టేడియం పరిసర ప్రాంతాలలోకి చేరుతుంది. ప్రతీసారి వర్షం పడినప్పుడు ఈ ప్రదేశంలో రోడ్లపై నీరు ప్రవహించడం పరిపాటిగా జరుగుతున్న ప్రక్రియే. ఇది తెలిసి కూడా స్థానిక పంచాయతీ అధికారులు డ్రైనేజీలపై సిమెంట్ ప్రేట్‌లు ఏర్పాటు చేయకుండా ఓపెన్‌గా వదిలేయడం వల్ల ఈ సంఘటన జరిగిందని ఆరోపిస్తున్నారు. అన్నదాన సత్రం వద్ద లోతట్టు ప్రాంతం కావడం వలన వర్షపు నీరు చేరి చెరువులను తలపిస్తూ ఉంటుంది. శనివారం అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షానికి ఈ ప్రదేశం మొత్తం రోడ్లు, డ్రైనేజీలు కలిసి పోవడంతో ఎక్కడ డ్రైనేజీ ఉందో .. ఎక్కడ గుంతలు ఉన్నాయో .. అర్థం కాక క్రమశిక్షణ కలిగిన ఒక శాఖకు చెందిన మహిళా ఉద్యోగినే నీటిలో ప్రవాహంలో పడి చనిపోయిందంటే మిగిలిన వారి పరిస్థితి ఏంటని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో భక్తులు, దుకాణ సముదాయాల ప్రజలు, పిల్లలు, ఎప్పుడు అక్కడ బస చేస్తూనే ఉంటారు. అది తెలిసి కూడా పంచాయతీ అధికారులు డ్రైనేజీలపై సిమెంట్ ప్లేట్‌లు ఏర్పాటు చేయకపోవడమే ఈ సంఘటనకు కారణమని, ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ప్రతి దళితుడికీ దళితబంధు

(మొదటి పేజీ తరువాయి..)

నమ్మి మోసపోవద్దని సభలో కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో రూ. 120 కోట్ల విలువైన పనులకు శనివారం శంకుస్థాపనలు చేసిన ఆయన అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో తొమ్మిదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేయాలని అమలు కానటువంటి ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో మీ ముందుకు వస్తున్నారని వారి మాటలు నమ్మితే మీరు ఆగమై పోతారని మంత్రి కేటీఆర్ అన్నారు. ఓడిపోయి ఇంట్లో కూర్చున్న తుమ్మలను తీసుకొచ్చి కేసీఆర్ మంత్రి ఇచ్చారని, ఎంపి పధవి పొందిన మరో వ్యక్తి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీరిద్దరికి కూడా మొన్నటి వరకు సీఎం కేసీఆర్‌ను వీరుడ, సూరుడు, ధీరుడు అని పొగిడి నేడు వీరిద్దరూ ఏకమై కేసీఆర్ దెయ్యం,బూతం అంటూ నిందిస్తున్నారని, చైతన్య వంతులైన సత్తుపల్లి ప్రజలు వీరి మాటలు నమ్మవద్దని పరోక్షంగా తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటికి పరోకంగా చురకలంటించారు. సీతారమ ప్రాజెక్టు రూప కర్త ముఖ్యమంత్రి కేసీఆర్ అని, 90 శాతం పనులు పూర్తయ్యి జిల్లాలో 7 లక్షల 50 వేల ఎకరాలకు ఈ ప్రాజక్టు ద్వారా ఎక్కువ సత్తుపల్లిలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి సిద్దంగా ఉన్నామని కేటీఆర్ అన్నారు. అలాంటి ఈ ప్రాజెక్టును తాము పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు గోదావరి జలాలతో కాళ్లు కడుగుతాను అనే పనికి మాలిన వ్యాఖ్యలు చేయడాన్ని మంత్రి కేటీఆర్ పరోక్షంగా మాజి మంత్రి తుమ్మలను విమర్శించారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసిన సమయంలో ప్రజల సమస్యలు పరిష్కరించలేకపోయిందని, అందుకే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని, ఈ సదర్భంగా మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతు పక్షపాతిగా రైతు బంధు పథకంతో 70 లక్షల మంది రైతు ఖాతాల్లో ఈ పథకం కింద రూ. 73 వేల కోట్లు జమ చేయ దం జరిగిందని, మిషన్ భగీరథ పేరుతో రూ.43 వేల కోట్లతో ఇంటిటికి త్రాగునీటి సౌకర్యం కల్పించామని అన్నారు.

స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదల పక్షపాతి అని, ఆయన చేసిన సేవలు మరువలేనివని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన శిష్యుడిగా రాజకీయాలతో సబంధం లేకుండా అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని ఈ సందర్బంగా మంత్రి కేటీఆర్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి దళితుడికి రూ. 10 లక్షల చొప్పున దళిత కుటుంబానికి ఈ పథకం అమలు చేయనున్నట్లు సంబంధిత అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, లబ్ది దారుల ఎంపికకు ప్రత్యేక అధికారులను కూడా నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు. కర్నాటక, ఢిల్లీ నుండి నిధులు తీసుకొచ్చి కాంగ్రెస్ వాళ్లు నిధులతో మిమ్ములను కొనాలని చూస్తున్నారని మీరు అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యేగా సండ్రను ఈ సారి గెలిపించాలని సత్తుపల్లిని జిల్లా చే యాడానికి తాము సిద్దంగా ఉన్నామని కేటీఆర్ హామీ ఇచ్చారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేయడం వల్ల ఈ నాడు సాగునీటికి ఇబ్బందులు లేకుండా రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం 12, 14 గంటల పాటు నిద్రాహారాలు లేకుండా పనిచేస్తున్నారని, ప్రముఖ పారిశ్రామిక వేత్త , ఎంపి బండి పార్థసారథిరెడ్డి అన్నారు. మంత్రి కేటీఆర్ ప్రపంచ వ్యాప్తంగా బ్యాండ్ అంబాజిటర్‌గా పేరు గడించారని, సత్తుపల్లి గత 40 ఏళ్ల క్రితం అభివృద్ధిలో వెనుకబడి ఉందని, ఆనాడు జలగం వెంగళరావురావు అభివృద్ధిని అంకురార్పణ చేయడం జరిగిందని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో రైతులకు ఉప యోగ పడే విధంగా అభివృద్ధి చేశారని, 2014 కు ముందు సాగునీటి కోసం నీరు లేక పంటలు సక్రమంగా పండలేదని నేడు సీఎంకేసీఆర్ హయాంలో రైతులు వివిధ రకాల పంటలు పండించుకుంటున్నారని పార్థసారథిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెలంగాణలో రైతుల కష్టాలు తీరాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు అన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని రైతుల కోసం పలు సార్లు పార్లమెంట్‌లో రైతులకు మోటర్ల బిల్లులు ప్రవేశ పెట్టకుండా పలు సార్లు అడ్డుకోవడం జరిగిందని ఈ సందర్భంగా నామా అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో రూ. 1000 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, అభివృద్ధి చేసే సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మీ మధ్య ఉండి మీ సమస్యలు పరిష్కరించే నన్ను రానున్న ఎన్నికలోన ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సండ్ర ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్, ఖమ్మం సీపీ విష్ణు ఎస్. వారియర్, వ్యవసాయశాఖ జేడి బి. సరిత,ఏసిపి బొజ్జా రామానుజం, సిఐ జె. మోహ న్‌బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ రావు జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,కమిషనర్ కోడూరి సుజాత, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ,కౌన్సిలర్‌లు వీరపనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్ పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

సూర్యాపేట జిల్లా మునగాల మండలం వెంకట్రామపురం శివారు ఎస్ఎంపేటకు చెందిన మందపల్లి సంతోష్‌కుమార్, ఝాన్సిరాణి దంపతులు ఖమ్మంలో మొబైల్ క్యాంటిన్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. సంతోష్ కుమార్ పెద్దనాన్న రామయ్య ఈనెల 27న మృతిచెందారు. కుటుంబ సభ్యులతో సంతోష్ కుమార్ స్వగ్రామానికి వెళ్లారు. రామయ్య అంత్యక్రియల అనంతరం శుక్రవారం తిరుగు ప్రయాణం అయ్యారు. భార్య, పిల్లలు యోజిత, గఘన, సోదరుడి పిల్లలు హేమలతశ్రీ, కోమర్‌రావుతో కలిసి ఖమ్మం వస్తుండగా శుక్రవారం మధ్యాహ్నం తల్లంపాడు వద్ద కారు అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న సంతోష్ కుమార్ అక్కడిక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన వారిని ఖమ్మంలో ఓ ఆస్పత్రికి తరలించారు. ఝాన్సీరాణి చికిత్స పొందుతూ మృతి చెందింది. సంతోష్ కుమార్, ఝాన్సీరాణిల అంత్యక్రియలు శనివారం కుటుంబ సభ్యులు నిర్వహించారు. సంతోష్‌కుమార్ పెద్దకుమార్తె యోజిత హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మిగతా చిన్నారులకు చికిత్స నిర్వహిస్తున్నారు. అతివేగం వారి కుటుంబంలో విషాదం నింపింది. ఒకే కుటుంబంలో ముగ్గురు మృతితో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బంధువులు, స్నేహితుల రోదనలు మిన్నంటాయి.

# రైతు నాయకుల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామిక చర్య: రాంబాబు

*కొణిజర్ల, సెప్టెంబర్30,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖామంత్రి కెటిఆర్, ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా శనివారం జిల్లాలో రైతు సంఘం నాయకులు, ఇతర ప్రజా సంఘాల నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. కొణిజర్ల మండలం అంజనాపురం వద్ద గోద్రెజ్ కంపెనీ పామాయిల్ పరిశ్రమ శంకుస్థాపన సభ వదనదకు తనతో పాటు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, పామాయిల్ సాగు రైతులు చింతనిప్పు చలపతిరావు, కొణిజర్ల సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తం ఎస్‌డి.పాషా, సంక్రాంతి వెంకటేశ్వరరావుతో పాటు పలువురు రైతులను శంకుస్థాపన సభ వద్ద బలవంతంగా అరెస్ట్ చేయడం జరిగిందని, జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పామాయిల్ టన్ను ధర గత సంవత్సరం రూ.23వేలు



ఉండగా, ప్రస్తుతం రూ.13వేలకు పైగా తగ్గి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పామాయిల్‌కు కనీస మద్దతు ధర రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని, అక్టోబర్ రెండో వారం నుంచి సాగర్ జలాలు వారబంధి పద్ధతిలో విడుదల చేయాలని, రుణమాఫి అమలులో రైతులు ఎదుర్కొంటున్న గందరగోళం తొలగించి సంపూర్ణంగా అమలు చేయాలని, అదేవిధంగా నాగపూర్ అమరావతి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి భూనిర్వాసితులు ధర నిర్ణయం 2013 చట్టం ప్రకారం నిర్ణయం చేయాలని వినతిపత్రం అందజేయడం కోసం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవడం జరిగిందని, అయినా సభా ప్రాంగణం నుంచి అరెస్ట్ చేసి కొణిజర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించడం అప్రజాస్వామిక చర్య అన్నారు. గ్రీన్‌ఫీల్డ్ నిర్వాసితుల సంఘం నాయకుడు ఎస్.నవీన్‌రెడ్డిని ఖమ్మం సుందరయ్య భవన్ నుంచి బలవంతంగా ఖమ్మం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు రైతు సంఘం నాయకులతో పాటు ఇతర ప్రజా సంఘాల రాజకీయ పార్టీల నాయకులు అరెస్ట్ తీవ్రంగా ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని అన్నారు. జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంత్రులు పర్యటన ఉంటే ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఉండాలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం కన్వీనర్ తుళ్ళూరి రమేష్, వేములపల్లి సుధీర్, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, బోజెడ్ల వెంకటయ్య, మందడపు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బిక్షాటన చేసి నిరసన తెలిపిన కార్మికులు



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో వంట చేస్తున్న మహిళా కార్మికులకు చెల్లించాల్సిన బకాయి వేతనాలు, బిల్లులు చెల్లించకుండా మిడ్డే మీల్స్ మహిళా కార్మికులను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రోడ్డు పాలు చేస్తున్నాడని ఎఐటియూసి అనుబంధ మిడ్డేమీల్స్ వర్కర్సు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్థేనపల్లి విజయలక్ష్మి ఆరోపించారు.బకాయి వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మిడ్డే మీల్స్ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సందర్భంగా శనివారం పట్టణంలోని వ్యాపార కూడళ్లల్లో బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పది రోజులుగా డిమాండ్ల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని తెలిపారు. కార్మికుల డిమాండ్లు వినే తీరిక కూడా కేసిఆర్‌కు లేకపోవడం విచారకరమన్నారు. తక్షణమే బకాయి వేతనాలు, బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రి హామీ మేరకు రూ.3వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తెనపల్లి విజయలక్ష్మి, అన్నవరపు వెంకటేశ్వర్లు, మంగ, రమావతి, ప్రభావతి, లక్ష్మి, రాధ, సరోజ, శ్రీదేవి, బూదెమోమ, వెంకట లక్ష్మి, విజయ, కమలమ్మ, స్వప్న పాల్గొన్నారు.

## డ్వాక్రా ఎగ్జిబిషన్ మేళా ప్రారంభం



*అశ్వాపురం,సెప్టెంబర్30,ప్రభాతవార్త.*

గౌతమీనగర్ కాలనీలోని తరంగిణి ఫంక్షన్‌హాల్‌లో అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా స్టేట్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ సేల్ మేళాను శుక్రవారం భారజల కర్మాగార జనరల్ మేనేజర్ కెవి థాలే ప్రారంభించారు.మేళా అక్టోబర్ 09వ తారీఖువరకు ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటలవరకు కొనసాగుతుందని,మేళాలో చేనేతవస్త్రాలు,బెంగాలీ శారీస్,రాజస్థాన్ డ్రస్సులు,మంగళగిరి పట్టువస్త్రాలు,అన్నిరకాల దుస్తులు,వివిధరకాల పిందివంటలు,తిను బండారాలు అందుబాటులో వుంటాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్లాంట్ డిజిఎంలు పిజెవి సుధాకర్,జగ్గారావు,మేనేజ్‌మెంట్ అధికారి సీహెచ్ కోటేశ్వరరావు,సొసైటి సెక్రటరీ రవికుమార్,వైస్ ప్రెసిడెంట్ సురేష్,డైరెక్టర్స్ రమేష్,కపిల్ చానల్,భారతి,డ్వాక్రా లీడర్ కోటా దేవకీదేవి,మహేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు విలువలతో కూడిన విద్యా విధానం అలవర్చుకోవాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి




*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 30 ప్రభాత వార్త*

ప్రస్తుత సమాజంలో విలువలతో కూడిన విద్య సమాజానికి చాలా అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జి.భానుమతి అన్నారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, నవభారత్, పాల్వంచలో శనివారం న్యాయ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. వ్యక్తి ఆత్మవిశ్వాసం చదువు వలన బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్‌అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, మహిళా ప్రతినిధి మనోరమ, జాయింట్ సెక్రటరి కాసాని రమేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తమరావు, డిప్యూటీ కౌన్సిల్ పి. నిరంజన్‌రావు, అసిస్టెంటట్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, న్యాయవాది మెండురాజమల్లు, జి.కె.అన్నపూర్ణ, ప్రిన్సిపాల్ శాంతకుమారి, పారా లీగల్, వాలంటీర్ రాజమణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## సహకార సంఘం రైతులకు రుణాల పంపిణీ



*జూలూరుపాడు, సెప్టెంబర్ 30, ప్రభాత వార్త*

జూలూరుపాడు సహకార సంఘంలో రుణమాఫీ పొందిన రైతులకు శనివారం సహకార సంఘం చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి రుణాలు పంపిణీ చేశారు. సంఘంలో ఇప్పటి వరకు 949 మంది రైతులు రుణమాఫీ పొందారు. రుణమాఫీ పొందిన రైతులకు 60 లక్షల రూపాయల రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా లేళ్ల వెంకట రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ పొంది రుణాలు తీసుకుని సభ్యులు వెంటనే ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ సంఘంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని దొంగలు బంగారం, నగదు చోరీ

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

బుద్దారం గ్రామంకు చెందిన బిక్షమారెడ్డి అనే వ్యక్తి ఇంట్లోకి గుర్తు తెలియని దొంగలు చొరబడి రూ.3లక్షలు విలువైన రెండు బంగారు గొలుసులు, ఉంగరం, సెల్‌ఫోన్‌తో సహ రూ.5వేలు నగదు అపహరించుకుపోయారు. బిక్షమారెడ్డి కుటుంబ సభ్యులు వినాయక నిమజ్జనంకు వెళ్ళగా సదరు గుర్తు తెలియని దొంగలు ఈ చోరీకి పాల్పడినట్లు తెల్సింది. ఈ మేరకు నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో శనివారం బాధితుడు ఫిర్యాదు చేసారు.

## హెడ్ కానిస్టేబుల్ మృతికి సంతాపం



*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*

హెడ్‌కానిస్టేబుల్ మృతికి సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా సంతాపం తెలిపారు. రాష్ట్ర మంత్రుల పర్యటన సందర్భంగా బందోబస్తు విధులకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన వన్‌టౌన్ హెచ్‌సీ శ్రీదేవి మృతి చెందారు. మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా నివాళులర్పించారు. ఎంఎ నయీం ఖురేషి, పాల శ్రీనివాస్, కొమరయ్యలు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు. విధి నిర్వహణలో నిబద్ధత కలిగిన వ్యక్తి శ్రీదేవి అని, ఆమె అకాల మృతి బాధాకరమని సాబీర్‌పాషా అన్నారు. శ్రీదేవి భర్త ఇదే డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న నిబద్దత గల అధికారి అన్నారు. శ్రీదేవి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన కోరారు. శ్రీదేవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి: కొత్వాల



*పాల్వంచ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

ఆదిదేవుని గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల అన్నారు. గణేష్ నిమజ్జనం అనంతరం శనివారం అన్నదానంనిర్వహించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని సబ్ స్టేషన్ ఏరియాలో బిఆర్ఎస్ పార్టీ యూత్ పట్టణాధ్యక్షులు బేతంశెట్టి విజయ్, బేతంశెట్టి వెంకట్‌ల ఆధ్వర్యంలో స్థానిక భజన మందిరం వద్ద చిప్పా సత్యం ఆధ్వర్యంలో అన్నదానంలో కొత్వాల పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పట్టణాధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, జడ్పిటిసి బరపాటి వాసుదేవరావు, నిర్వాహకులు తీగల సునిల్ రెడ్డి, జెట్టి శ్రీకాంత్, శంకర్, మణి, చిన్నసత్యం, చిన్నపండు, పవన్, బబ్లు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన సీఐ రమాకాంత్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:*

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






## పిడుగుపాటుకు గురై పశువుల కాపరి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని సింగవరం గ్రామపంచాయతీ వైట్‌నాగారం గ్రామానికి చెందిన పాయం పుల్లయ్య (60) పిడుగుపాటుకు గురై శనివారం మృతిచెందాడు. మృతుడు పుల్లయ్య రోజువారీలాగే తన పశువులను వైట్‌నాగారం గ్రామసమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో మేపుతుండగా .. అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి సమీపంలో పిడుగు పడి పిడుగు పాటుకు గురై అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడు పుల్లయ్యకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. జరిగిన సంఘటన తెలుసుకుని దుమ్ముగూడెం మండల గిర్ధావర్ 1 లక్ష్మయ్య పంచనామా నిర్వహించారు. ప్రభుత్వ పరంగా వచ్చే సహాయాన్ని త్వరితగతిన అందేలా చర్యలు చేపడతామని మృతుడు కుటుంబానికి హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

భద్రాచలం ప్రభాతవార్త:



శనివారం బీఆర్ఎస్ పార్టీ కేకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో భద్రాచల పట్టణంలో నాయకులు మహిళ నాయకురాలు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సాయిబాబు, ఉడుతా రమేష్, హసీనా, గురదల వెంకటేశ్వర్లు, ఎస్సీ జిల్లా నాయకులు హరికృష్ణ వీరిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బలసాని లక్ష్మీనారాయణతో పాటు బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, బొలిశెట్టి రంగారావు,మినీ ట్రావెల్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు హరిబాబు తాండ్ర నరసింహరావు, హనుమంతురావు, రేపాక పూర్ణచందర్‌రావు, కోటగిరి సత్యనారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రానున్న రోజుల బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తమన్నారు.

## భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రభుత్వ విఫ్ రేగా

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై నమ్మకంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్య పరక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల కంటే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి పేద వాడికి ఉచితంగా వైద్య సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన వైద్య విధానాన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అమలు చేస్తున్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుతున్నాయని ఆయన అన్నారు.

# ఆకాశరామన్న ఆదివాసీ సంఘాల క్రియేటర్స్ పోలీసు అధికారులే

**-వ్యూహాత్మక సూరజ్‌కుండ్ పథక దాడిలో భాగమే**

**-సీపీఐ (మావోయిస్టు) బీకే జిల్లా, ఏఎస్ఆర్ డివిజన్ కార్యదర్శి ఆజాద్**

చర్ల, ప్రభాతవార్త :

ఆకాశ రామన్న ఆదివాసీ సంఘాల క్రియేటర్స్, రైటర్స్, డైరెక్టర్స్, ప్రెసిడెంట్స్, ఎస్ఐబీ పోలీసు అధికారులేనని, చర్ల మండల సెంటర్‌లో వెలసిన కరపత్రాలు వ్యూహాత్మక సూరజ్‌కుండ్ పథక దాడిలో భాగమేనని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం – అల్లూరిసీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ శనివారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రతి గ్రామాల ప్రజలకు విద్య, వైద్యం, మౌళిక వసతులు లాంటివి ప్రజలు పోరాటం, డిమాండ్ చేయకుండానే ప్రభుత్వాలు కల్పించాలని, అది ప్రభుత్వాల బాధ్యతని, కానీ భారత రాజ్యాంగం గురించి అవగాహన లేని జిల్లా పోలీసు అధికారులు, పేరు లేని ఆకాశరామన్న ఆదివాసీ సంఘాల ముసుగులో మావోయిస్టుల మూలంగా ఆదివాసీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నారని దుష్ప్రచారం చేయడం హాస్యప్రధమేనని, అది ప్రమోషన్‌ల కోసమేనని ఆరోపించారు. ఈ నెల 19న 26కు పైగా ఆదివాసీ గ్రామాల ప్రజలు ఏజెన్సీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలనే డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని చర్ల తహసిల్దార్‌కు అందించారని, ఇది మీడియాలో సైతం వచ్చిందని, జిల్లాలో చర్ల మండలంతో



పాటు అన్ని మండల కేంద్రాల హస్పిటల్‌లలో యంబీబీఎస్ డాక్టర్‌లు, మందులు లేక సరైన వైద్యం అందక సీజనల్ వ్యాధులతో బాధపడుతూ అనేక మంది ఆదివాసీలు చనిపోతున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఆదివాసీ ప్రాంతాల్లో విద్యావ్యవస్థ కుంటుపడిందని, ఆదివాసీ విద్యార్థులు కూలీకి వెళ్ళి తమ బ్రతుకు బండిని లాగుతున్నారని, ఆదివాసీ విద్యార్థులకు, యువకులకు పోలీసు ఉద్యోగాలిస్తూ, పోలీసు ఇన్‌ఫార్మర్స్ గా మార్చుకుని ఆదివాసీలపై ఉసిగొల్పుతున్నది నిజం కాదా అని, హరితహారం పథకం పేరుతో ఆదివాసీల భూముల్ని లాక్కొని మొక్కలు నాటడం, వారి గ్రామాల్ని కాల్చడం, బుల్డోజర్‌లతో కూల్చివేయడం, వాహనాలలో వారిని బలవంతంగా దూర ప్రాంతాలలో వదిలి వేసి భిక్షగాళ్ళను చేస్తున్నారని ఆరోపించారు. మన జిల్లాకు పొరుగున ఉన్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఆదివాసీలు రాజ్యాంగంలోని 5వ, 6వ, షెడ్యూల్, పెసా 1996 చట్టాలను అమలు చేయాలని, రాజ్యాంగ విరుద్ధంగా, గ్రామసభల అనుమతి లేకుండా బలవంతంగా వేసిన సీఆర్‌పీఎఫ్ క్యాంపులు ఎత్తివేయాలని, కార్పొరేటీకరణ, సైనికీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిపై భూతల యుద్ధం, వాయుసేన ద్వారా వైమానిక యుద్ధం చేయడం ఎంతవరకు సమంజసం అని, దీనిలో ఎస్ఐబీ అధికారులు, గ్రేహౌండ్స్ బలగాలు పాల్గొనడం సమర్ధనీయమేనా అని అన్నారు. ఆదివాసీలకు స్వయం ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూల్‌లోని 244 (1)(2) ప్రకారం పెసా 1996 చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, జీవో నెంబర్ 3, 1/70 చట్టాలను ఎందుకు అమలు చేయడం లేదని, గ్రామసభల అనుమతి లేకుండా ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసేతరులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సహా అడుగుపెట్టకూడదని, కానీ తగ్విరుద్ధంగా పోలీసులు క్యాంపులు వేయడం, ఫారెస్టు డిపార్టుమెంట్ వెళ్ళి వారికి నిలువ నీడ లేకుండా చేయడం రాజ్యాంగాన్ని ఉల్లఘించడం కాదా అని, పోలీసు ఫారెస్టు డిపార్టుమెంట్ అధికారులను అరెస్టు చేసి దేశ ద్రోహం, ఉపా (యూఏపీఏ) లాంటి కేసులు పెట్టి జైల్‌లో ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. పేరు లేని ఆకాశరామన్న ఆదివాసీ సంఘాల పేరుతో భద్రాద్రికొత్తగూడెం పోలీసు అధికారులు మావోయిస్టు పార్టీపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని ఆ లేఖ ద్వారా డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రజలారా మావోయిస్టు నాయకత్వంలో కొనసాగుతున్న దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో భాగస్వాములై నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసినప్పుడే జల్ – జంగల్ – జమీన్, గౌరవం, అటవీ, ఖనిత సంపదలపై సంపూర్ణ అధికారం లభిస్తుందని పిలుపునిస్తున్నాం అని పేర్కొన్నారు.

## ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తారు

**ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

భద్రాచలం, ప్రభాతవార్త :



మంత్రి కెటిఆర్ భద్రాచలం పర్యటనకు శ్రీరామ చంద్రుడి శాపమని, భద్రాచలం శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదెం వీరయ్య.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆశలు పెట్టుకున్న మంత్రి కెటిఆర్ పర్యటనపై భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి భారీవర్షం రూపంలో నీళ్లు కుమ్మరించారు. భద్రాద్రి రామునికి ఇస్తానన్న రూ.100కోట్ల నిధులు ఇప్పటికైనా కేటాయించాలని, శ్రీరామచంద్రుడికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, అలాగే గత సంవత్సరం వరదలు వచ్చినప్పుడు భద్రాచలంలో పర్యటించిన ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.1000 కోట్లు కేటాయించి భద్రాద్రి డివిజన్ ప్రజలను వరదల నుండి శాశ్వతంగా కాపాడతానని హామీలు ఇచ్చారని, ఇప్పుడేదో రూ.35 కోట్లతో శంకుస్థాపనలు చేసి మళ్లీ మా ప్రభుత్వం వచ్చిన హామీలు నెరవేర్చాలని, కనీసం మీ పర్యటనలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనానికి సమయం కూడా లేకపోవడం మీకు భద్రాచలం పట్ల శ్రీసీతారామచంద్ర స్వామి పట్ల ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుందని, మీ మోసాలు ప్రజలందరూ తెలుసుకున్నారు అని ముందున్న ఎన్నికల్లో మీకు సరైన బుద్ధి చెప్తారని ఎద్దేవా చేసారు. భారీ వర్షం కారణంగా ప్రమాదానికి గురై మహిళ కానిస్టేబుల్ మృతి చెందడం చాలా బాధాకరమని, భద్రాచల ఓట్లు దండుకునేందుకు శంకుస్థాపనల పేరుతో మీరు ఆడిన డ్రామాలో మహిళా ఉద్యోగి మృతి చెందటం మీ ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనం అని, ఆమె కుటుంబాన్ని ఉద్యోగంతో పాటు ఎస్ క్రషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-సీపీయం, సీఐటీయూ**

చర్ల ప్రభాతవార్త:

ప్రభుత్వం మెప్పు కోసమే సిఐటియు నాయకుల అరెస్టులు సిఐటియు పేరు వింటేనే భయంతో వణికిపోతున్న మంత్రులు సిఐటియు భద్రాద్రికొత్తగూడం జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ ప్రభుత్వం యొక్క మెప్పు కోసమే భద్రాద్రికొత్తగూడెం జిల్లా పోలీసులు ముఖ్యంగా భద్రాచలం పట్టణ పోలీసులు సిఐటియు నాయకులు అక్రమ అరెస్టులు చేస్తున్నారని, ఈ అరెస్టులను సిఐటియు చర్ల మండల కమిటీ త్రీవంగా ఖండిస్తుందని మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, మండల నాయకులు శ్యామల వెంకట్ తెలిపారు. భద్రాచలంలో మంత్రి కేటీఆర్ పర్యటన ఉందని సీఐటీయు నాయకులను అక్రమంగా అరెస్టు చేయాటాన్ని నిరశిస్తూ చర్లలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేసి, మానవహారం చేసి, ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్మికుల యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేసే విధంగా పోలీస్ అధికారులు కార్మికులను మంత్రులకు కలిసి వినత పత్రం అందించే అవకాశం కల్పించాలని గాని, మంత్రుల మెప్పుకోసం కార్మికుల గొంతు నొక్కే పని చేయడం ఎంతవరకు సమంజసమో పోలీస్ అధికారులు ఆలోచించుకోవాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని, రాష్ట్ర స్థాయిలో సమస్యలపై పోరాడుతునన సంఘాల తోటి చర్చలు జరిపే ప్రక్రియకు ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడీ నాయకులు స్వరూప సత్యవతి, కమల మనోహరి, చిలకమ్మ భారతి, కృష్ణవేని, భానుమతి, సుభద్ర, పుష్ప, శోభారాణి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



## బోనకల్ మండలానికి దళితబంధు

### -సత్తుపల్లిసభలో 'లింగాల' అభ్యర్థనపై కెటిఆర్ ప్రకటన



మధిర, సెప్టెంబర్30(ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం దళితవర్గాల అభ్యున్నతికై ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి అమలుచేస్తున్న దళితబంధు పథకంను మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలాన్ని ఎంపిక చేసినట్లు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ ప్రకటించారు. శనివారం ఉమ్మడిజిల్లా పర్యటనలో బాగంగా సత్తుపల్లిలో జరిగిన సభలో జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ అభ్యర్ధన మేరకు ప్రతిపాదనలో ఉన్న బోనకల్ మండలాన్ని ఎంపిక అంశాన్ని మరోమారు గుర్తుచేయడంతో సభావేధికగా మంత్రి కెటిఆర్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈపథకాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించిన సందర్భంగా మధిర నియోజకవర్గంలోని చింతకానిని తొలుత ఎంపికచేయగా, ఈక్రమంలోనే మధిర మండలంలోని రొంపిమళ్ళగ్రామాన్ని స్థానిక ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్క విన్నపం మేరకు ఎంపిక చేసి లబ్దిదారులకు ప్రయోజనం కల్పించడం తెలిసిందే. ప్రభుత్వం ఇప్పటికే 1600మందిని ఎంపిక చేసే అవకాశం ఇవ్వగా, చింతకాని మండలానికిపూర్తిస్థాయిలో ప్రయోజనం దక్కగా, ప్రస్తుత నిర్ణయంతో బోనకల్ మండలంలోని మరో 4వేల మంది లబ్దిదారులకు దళితబంధు అందనున్నది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఈపథకం మధిర నియోజకవర్గంలోని సుమారు 50శాతంకు పైగా దళితవర్గాలకు చెందిన వారికి ప్రయోజనం చేకూర్చినట్లుగా కానున్నది. అయితే ప్రస్తుతం బోనకల్ మండలాన్ని దళితబంధు కింద ఎంపిక చేయడంతో పెద్ద ఎత్తున ఆయా సామాజికవర్గాలలో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి.

## వివిధ వస్తువుల శబ్దాలతో తెదేపా నిరసన



మధిర, సెప్టెంబర్30(ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆపార్టీ శ్రేణులు శనివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వివిధ వస్తువులను వాయిస్తూ వింతరీతిలో నిరసనను వ్యక్తంచేసారు. అంబేద్కర్ విగ్రహానికి నివాలులర్పించి వినతిపత్రాన్ని అందచేసారు. ఈసందర్భంగా ఆపార్టీ ఖమ్మం ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు మాట్లాడుతూ చట్టాన్ని గుప్పిట్లో పెట్టుకుని రాజ్యాంగ సంస్థలను ప్రయోగిస్తూ ఎపి సిఎం వైఎస్.జగన్ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్ట్‌చేయడం దుర్మార్గమన్నారు. ఇదే క్రమంలో పార్టీ జాతీయకార్యదర్శిలోకేష్‌ను కూడా అరెస్ట్‌చేయడానికి కుట్రజరుగుతోందని ఆవేదన వ్యక్తంచేసారు. అంతిమంగా ప్రజలే న్యాయనిర్ణేతలని, నిర్ధోషులైన వారిపై జరుగుతున్న అక్రమఅరెస్ట్‌ల పై రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాలు నిరసించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకుల ఉన్నారు.

### తెలంగాణ అనుసరిస్తుంది.... ఆచరిస్తుంది... : కందాళ

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30,(ప్రభాతవార్త :

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో ఆదరణ పొందాయని తెలంగాణలో అనుసరిస్తున్న సంక్షేమ పాలన దేశంలో ఉన్న మిగతా రాష్ట్రాలు ఆచరిస్తుందని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో షాదీముభాకర్, కళ్యాణ్‌లక్ష్మీ 69చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి శనివారం అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... భారత దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వంలో అమలవుతున్నాయని తెలంగాణ అనుసరిస్తుంది. దేశం ఆచరిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రబుత్వం ఏర్పాటుతో పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10/10 సీట్లు బీఆర్ఎస్ గెలవబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మకు శవయాత్ర -అంగన్‌వాడీ,ఆశ,ఎండిఎంల నిరసన



మధిర, సెప్టెంబర్30(ప్రభాతవార్త

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గడిచిన కొద్దిరోజులుగా అంగన్‌వాడీలు, ఆశావర్కర్‌లు, మధ్యాహ్నభోజన కార్మికులు చేపడుతున్న నిరసనలో బాగంగా శనివారం రాష్ట్రప్రభుత్వదిష్టిబొమ్మకు శవయాత్రను నిర్వహించారు. సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో నాయకులు పడికంటిమురళి, వడ్రాణపుమధు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులు, కార్మికుల పట్ల కపటప్రేమను నటిస్తున్నదన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానాలు పనికితగిన వేతనాన్ని, కనీసవేతన చట్టాలకు అనుగునంగా వేతనాల చెల్లింపులు చేయాలని ఆదేశాలిచ్చినా ప్రభుత్వాలు వీరి శ్రమదోపిడి చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వీరిపట్ల సానుకూలతను వ్యక్తంచేస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. మందాసైదులు, పాపినేనిరామనర్సయ్య, మద్దాలప్రభాకర్, విల్సన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు

## జివో142ను రద్దుచేయాలి -భట్టికి వినతి



మధిర, సెప్టెంబర్30(ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖలో మానవవనరుల హేతుబద్దీకరణ ప్రక్రియలో బాగంగా విడుదల చేసిన జివో142ను రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ సిఎల్‌పి నేత మల్లుభట్టివిక్రమార్కకు శనివారం వైద్యశాఖ ఉద్యోగుల పోరాటకమిటి సభ్యులు వినతిపత్రాన్ని అందచేసారు. జివో ప్రకారం జనాభాప్రాతిపదికన కాకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను క్యాడర్‌ల వారీగా ఒక్కోజిల్లాకు బదిలీచేసారని, దీని వలన అన్ని క్యాడర్ల సిబ్బంది జిల్లాలో ఉండేఅవకాశం లేకపోగా, ఒక జోన్‌లో మంజూరైన పోస్టుల కంటే అదనంగా ఉద్యోగుల కేటాయింపు జరుగుతుందన్నారు. ఈజివో రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్దమని వారు భట్టివిక్రమార్కకు వివరించారు. ఈజివో రద్దుకు కృషిచేయాలని, ప్రభుత్వ వైద్యం అన్నిప్రాంతాల ప్రజలకు అందడంతో పాటు ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. దీనిపై స్పందించిన భట్టివిక్రమార్క ప్రభుత్వంతో వైద్యఆరోగ్యశాఖతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సుదర్శన్, లంకాకొండయ్య, ఉటుకూరిభాస్కర్‌రావు పలువురున్నారు.

## ఎంఇవో ప్రభాకర్‌కు అభినందనలు



మధిర, సెప్టెంబర్30(ప్రభాతవార్త

మండల విద్యాశాఖాధికారిగా పదేళ్ళకాలంగా సేవలందిస్తున్న వై.ప్రభాకర్‌ను శనివారం కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, సిఆర్‌పిలు అభినందించారు. మండల వనరుల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎంపిడివో సిలార్‌సాహేబ్ ముఖ్యఅతిధిగా హాజరై ఎంఇవోను సన్మానించారు. ఎంఇవోగా మధిర మండలంతో పాటు పలు విడతల్లో బోనకల్, ఎర్రుపాలెం మండలాల ఇంఛార్జ్‌గా విద్యాశాఖ బాద్యతలను నిర్వర్తించడం, ఉపాధ్యాయుల మద్య సమన్వయంను నెలకొల్పుతూ ఫలితాల సాధనలో కీలకంగా వ్యవహరించడం అభినందనీయమని ఎండివో అన్నారు. ఎంఇవో మాట్లాడుతూ మధిర, ఎర్రుపాలెం మండలాలలోని ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు విధినిర్వహణల్లో బాద్యతాయుతమైన పాత్రను నిర్వహిస్తూ సమన్వయంతో పనిచేయడం తనకు సహకారాన్ని అందించడం వలన విద్యాశాఖ ముందడుగులో ఉన్నదన్నారు.




## ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించాలి



బోనకల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18వేలు ప్రభుత్వం నిర్ణయించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె శనివారం ఆరో రోజున ఆశాలు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సమ్మెకు సిపిఐ మండల సమితి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎఫ్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రమాద బీమా రూ. 5 లక్షలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. ఎఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్లు కల్పించాలని కోరారు. అనంతరం ర్యాలీగా బస్టాండ్ సెంటర్‌కు చేరుకుని మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఆకెన పవన్, ఆశా వర్కర్సు మండల అధ్యక్ష కార్యదర్శులు రామన సరోజిని, యశోద, లీల, నారాయణమ్మ, షకినాబి, రాంబాయి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## యన్నబోయిన కుటుంబానికి భట్టి పరామర్శ



బోనకల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని జానకిపురం మాజీ సర్పంచ్ యన్నబోయిన నర్సింహారావు ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆయన కుటుంబాన్ని మధిర ఎమ్మెల్యేమల్లు భట్టి విక్రమార్క శనివారం పరామర్శించారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు బొల్లెపోగు రామారావు భార్య ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని కూడా భట్టి పరామర్శించారు. ఆశాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులు భట్టి విక్రమార్కను కలిసి వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జానకిపురం సర్పంచ్ చిలక వెంటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, తిరుపతిరావు, పిట్టల నాగేశ్వరరావు, కర్లకుంట జయరాజ్, గోగుల కృష్ణ, షేక్‌జాని, యువజన కాంగ్రెస్ నాయకులు భద్రు, సేవాదళ్ మండలాధ్యక్షుడు చింతేటి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి ఆర్ధికసాయం



జానకిపురం గ్రామం మాజీ సర్పంచ్ యన్నబోయిన నరసింహారావు ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఆయన కుటుంబాన్ని ముదిరాజ్ సంఘం జిల్లా కమిటీ సభ్యులు శనివారం పరామర్శించారు. ఈటెల రాజేంద్ర అందజేసిన రూ.20వేల లను వారి కుటుంబ సభ్యులకు ప్రముఖ డాక్టర్ శీలం పాపారావు ముదిరాజ్ ఆధ్వర్యంలో అందజేశారు. ముదిరాజ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచి ఆర్థిక సాయం చేసిన ఈటెల రాజేంద్రకు మండల కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పతానపు వెంకటేశ్వర్లు కొప్పెర వెంకట నర్సయ్య, కొప్పెర జానకి రామయ్య, ముదిరాజ్ మండల కమిటీ అధ్యక్షులు గణపారపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి రెడ్డిబోయిన ఉద్దండు, పిట్టల నాగేశ్వరరావు, గోగుల కృష్ణయ్య, యన్నెబోయిన నారాయణ, గోగుల తిరుపతిరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీ, ఆశాలను ఉద్యోగులు పర్మినెంట్ చేయాలి

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ డిమాండ్**

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*



అంగన్‌వాడీ, ఆశాలను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో చేస్తున్న నిరవదిక సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. బీఆర్ఎస్ ప్రరభుత్వం తక్షణం అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని, 60 సంవత్సరాల తర్వాత అంగన్‌వాడీ ఉద్యోగులను వలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, పల్లపు వెంకటేశ్వర్లు, పాంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, ఎండీ అక్బర్, పుల్లురి కుమార్, ఫైజుద్దీన్, లావుడ్యా నరేష్, మొద్దు శ్రీను, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి గ్రీవెన్స్‌డే రద్దు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*

అక్టోబర్ 2వ తేదీ సోమవారం గాంధీజయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు కావడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సెలవు కాబట్టి అధికారులు అందుబాటులో ఉండని కారణంగా ప్రజలు ఎవరు ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టరేట్‌కురావొద్దని కలెక్టర్ సూచించారు.

## పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు శాంతియుత సమ్మె

*పాల్వంచ, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*

తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (ఈ పంచాయతీ), ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు అందరూ శాంతియుత సమ్మె నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. పాల్వంచలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రాన్ని అందించారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న 32 ప్రాజెక్టు మేనేజర్లకు పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కలినపంచాలని, ఈ పంచాయతీ 1619 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కలినపంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విక్రం, కిషోర్, క్రాంతి, కిరణ్, చంద్రకళ, అనీషా, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



# డీజీఎం ధన్వాల్ శ్రీనివాస్ సేవలు అభినందనీయం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*



డీజీఎం ధన్వాల్ శ్రీనివాస్ అందించిన సేవలు అభినందనీయమని జీఎం పర్సనల్ బసవయ్య అన్నారు. స్థానిక కేసీవోఏ క్లబ్‌లో ఏర్పాటు చేసిన డీజీఎం పదవీ విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో క్లర్కుగా పదవిని పొందిన అనంతరం వెల్ఫేర్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందారని, అంచెలంచెలుగా ఎదిగి వివిధ హోదాల్లో వివిధ ఏరియాల్లో 34 సంవత్సరాల సుధీర్ఘమైన సుహృద్భావ వాతావరణంలో ఆదర్శ అధికారిగా అధికారుల కార్మికుల అభిమానం చూరగొని పదవీ విరమణ పొందారని అన్నారు. సింగరేణిలోని పలు పదవుల్లో క్రమశిక్షణతో అంకిత భావంతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, పర్సనల్ విభాగానికి వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ ఈఈ కవితా నాయుడు, ఏజీఎం పర్సనలన కే.శ్రీనివాసరావు, డీజీఎం పర్సనల్ విలాస్ శ్రీనివాస్ పోత్దార్, పర్సనల్ మేనేజర్లు ఎస్‌వీ రావు, ముకుంద సత్యనారాయణ, వైవీఎల్ వరప్రసాద్, రాజగోపాల్, డీవైపీఎంలు కే.శివకుమార్, అనీల్, నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, పీవీ సత్యనారాయణ, జీకే కిరణ్‌కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో వెయిట్‌లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*

కార్పొరేట్ డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో ఏరియా స్థాయి బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ అండ్ పవర్ లిఫ్టింగ్ పోటీలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు ఏరియా స్థాయి బాడీబిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలను ముఖ్య అతిథిగా వెల్ఫేర్ ఆఫీసర్, హానరరీ సెక్రటరీ టి.శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు. కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉద్యోగులు కంపెనీ స్థాయిలోనే కాకుండా కోలిండియా లెవల్‌లో కూడా పతకాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్, హానరరీ సెక్రటరీ టి.శ్రీనివాసరావుతో పాటు స్పోర్ట్స్ సూపర్‌వైజర్ ఎంసీ పాస్‌నెట్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఏవీ రమేష్, బాడీబిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఆశా కార్యకర్తల మానవహారం

*చంద్రుగొండ, సెప్టెంబర్ 30 ప్రభాత వార్త*



ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు, సిపిఎం, సిఐటియూ నాయకులు శనివారం చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఐలూరు రామ్‌రెడ్డి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించి, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి, సిపిఎం మండల కమిటీ సభ్యులు పెద్దిన్ని వేణు, అప్పాడి నాగేశ్వరరావు, ఆశా వర్కర్ల యూనియన్ మండలాధ్యక్ష కార్యదర్శులు జనగామ రుక్మిణి, రమాదేవి, జ్యోతి, కె.అరుణ, బి.పుణ్యవతి, లక్ష్మి, శిరోమణి, జయమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు నాయకుల అక్రమ అరెస్ట్

**నిరసనలతో కెటిఆర్‌కు కార్మికుల దీటైన జవాబు**

**మానవహారాలు, రాస్తారోకోలు, భారీ ప్రదర్శనలు, దిష్టిబొమ్మల దగ్ధంలో కార్మికుల నిరసన**

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

భద్రాచలం పర్యటనకు మంత్రి కేటిఆర్ వస్తున్న సందర్భంగా అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు, డిమాండ్లు తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ తరుణంలో శనివారం తెల్లవారు జామున నుంచి భద్రాచలంలో సిఐటియు కార్యాలయంలో ఉన్న అంగన్‌వాడీ యూనియన్ ప్రధాన కార్యదర్శి జిలకర్ర పద్మ, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బి.నర్సా రెడ్డి, దొడ్డా రవికుమార్, ఇళ్లకి వెళ్లి అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ అక్రమ అరెస్ట్‌లకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా 23 మండలాల్లో సమ్మెలో ఉన్న కార్మికులు పెద్దఎత్తున మానవ హారాలు, ప్రదర్శనలు, రాస్తారోకోలు, ప్రభుత్వ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. కార్మికులతో పెట్టుకుంటే అగ్గిలా రగిలిపోతారని అందుకు ఈ నిరసనలే నిదర్శనమని సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి, కార్యదర్శి ఎ.జే.రమేష్‌లు ఒక ప్రకనటలో తెలిపారు. 20 రోజులుగా అంగన్‌వాడీ కార్మికులు, ఆరు రోజులుగా ఆశా వర్కర్లు, మూడు రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు కనీస వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మె



చేస్తున్నారని తెలిపారు. మంత్రుల పర్యటనలో సమస్యలు చెప్పుకోవడానికి ప్రయత్నం చేశారని అన్నారు. సిఐటియు అంటే, కార్మికుల సమ్మె అంటే బిఆర్ఎస్‌కు వణుకు పడుతుందని, సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోనంత కాలం ఎక్కడ మంత్రుల పర్యటనలు చేసినా అడుగడగునా అడ్డుకుంటామని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేతకాని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామని స్పష్టం చేశారు. కార్మికుల తరుపున నిరంతరం పోరాటాలు చేస్తున్న ఎర్రజెండాలే కార్మిక వర్గానికి రక్ష అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమ్మెలో ఉన్న యూనియన్ నాయకులను చర్చలు పిలిచి సమస్యలు పరిష్కరించాలని బ్రహ్మాచారి, ఎ.జే.రమేష్‌లు కోరారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి

**- నియోజకవర్గ స్వరూపాన్ని మార్చేస్తా**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



చుంచుపల్లి, సెప్టెంబర్ 30 - (ప్రభాతవార్త): పరాయి వలస పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అదే విధంగా కొత్తగూడెంలో సైతం పరాయి నాయకులను పక్కకు పెట్టి ఒక్క అవకాశం ఇవ్వాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విజ్ఞప్తి చేశారు. శనివారం చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనీలో అశేషజనవాహిని మధ్య పర్యటించారు. కామేష్ రాకను స్వాగతిస్తూ ప్రజలు పెదనద ఎత్తున ఎదురేగి ఘన స్వాగతం పలుకుతూ మేళతాళాలతో, మంగళ హారతులు ఇచ్చి తోడుకొని పోయారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... ఇక్కడి గాలిని పీల్చిన వాడిగా, ఇక్కడి నేలమీద నడయాడిన వ్యక్తిగా నియోజకవర్గ నైసర్గిక స్వరూపాన్ని అణువణువునా తెలుసుకున్న వ్యక్తిగా భవిష్యత్ తరాలకు బంగారు బాట వేయాలని దృఢ సంకల్పంతో ప్రజల ముందుకు వచ్చానని అన్నారు. ఇక్కడి ప్రజలపై అశేష నమ్మకంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడాల్సిన దౌర్భాగ్యం ఇకపై కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఉండదని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు హక్కుగా రావాల్సిన ప్రతీ సౌకర్యాన్ని మౌలిక వసతులను కల్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సోమిడి రాజేష్, ఎండీ మక్బుల్, ఉస్మాన్, జగదీష్, రజియాలు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కట్టుగా ఆడుతున్న డ్రామా

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 - (ప్రభాతవార్త):



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కట్టుగా ఆడుతున్న డ్రామా అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. హెడ్డాఫీస్ ఎదుట కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇప్పటికప్పుడు నేరుగా యాజమాన్యమే వేతనాలు చెల్లించాలని, అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులను కోలిండియా వేతనం అమలు చేయాలని, లేదా జీవో నంబర్ 22 గెజిట్ చేసి అమలు చేయాలని, సింగరేణి లాభాల్లో వాటా లేదా చట్ట ప్రకారం 20 శాతం బోనస్ చెల్లించాలని, ప్రమాదంలో మరణించిన కాంట్రాక్టు కార్మికులకు కోలిండియాలో ఇస్తున్న విధంగా రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని విభాగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. బొమ్మిడి మల్లికార్జున్, జలీల్, కాలం నాగభూషణం, ఎండీ అక్బర్, ఫైజుద్దీన్, ఫక్రుద్దీన్, మొద్దు శ్రీను, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా, మిడ్డేమీల్స్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ములకలపల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):



రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా, మిడ్డే మీల్ వర్కర్లకు వేతనం రూ.18వేలకు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ములకలపల్లిలో సమ్మె శిబిరంలో కార్మికులతో మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా రాష్ట్రంలో అనేక సేవలు అందిస్తున్న ఆశా, అంగన్‌వాడీ, మిడ్డే మీల్ వర్కర్లకు కనీస వేతనం లేకుండా శ్రమదోపిడీకి గురవుతున్నారని, చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు, గుజరాత్ కోర్టులు తీర్పులు ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయడంలేదని వాపోయారు. ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా ఉన్న ఆశా, అంగన్‌వాడీలను ప్రభుత్వాలు గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి.యూసుఫ్, మండల నాయకులు ముదిగొండ రాంబాబు, దుబ్బా ధనలక్ష్మి, వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాసాని కోటేశ్వరరావుకు పదవీ విరమణ సన్మానం

కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో వలంటరీ రిటైర్మెంట్ అయిన టెండాల్ బాసాని కోటేశ్వరరావు పదవీ విరమణ పొందిన సందర్భంగా వర్క్‌షాప్ హెచ్‌వోడీ టి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో పదవీ విరమణ సన్మానం చేశారు. శాలువ కప్పి సత్కరించారు. ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని మాట్లాడుతూ... రిటైర్డ్ అయిన కోటేశ్వరరావు మంచి నైపుణ్యత కలిగిన ఉద్యోగి, గేర్ బాకుసనలు, క్రషర్, బంకర్లు, కట్టడంలో వారు సిద్ధహస్తులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ ఇంజనీర్లు బోడా శంకర్, టి.అనీల్, ఉపేందర్‌బాబు, పిట్ సెక్రటరీ ఎండీ సత్తార్‌పాషా, సెంట్రల్ కమిటీ పొదిలి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ మధుకృష్ణ, ఐఎన్‌టీయూసీ నుంచి సంఘవీర ఐమన్స్, బీఎంఎస్ నుంచి కాసర్ల మోహన్, సూపర్‌వైజర్లు రమేష్‌బాబు, నాగమోహన్, మనోజ్, యాకుబుద్దీన్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఈశ్వరరావు, బాబుదీన్, గోపాల్, శ్రీకాంత్‌శర్మ, పీఆర్‌సీ రెడ్డి, ప్రవీణ్‌కుమార్, కేవీ రెడ్డి, గిరిబాబు, రియాజ్, బిల్లా కృష్ణారావు, శ్రీనివాస్, జయరాజు, సముద్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మంటపంలో అన్నదానం

**- పాల్గొన్న ఏరియా జీఎం**



కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - (ప్రభాతవార్త): చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ కార్మిక ప్రాంతంలో నాల్గ ఏరియాలో గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా వినాయక మంటపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏరియా జీఎం శాలెంరాజు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి సాగర్, నిమ్మల రాజేశ్వరరావు, మోహన్‌రెడ్డి, మైన రాజేష్, గోపి కుమార్, గౌస్, నిమ్మల సాగర్, ఆముదాల అనీల్, మున్ను, కమిటీ సభ్యులు అశోక్, లక్ష్మణ్, శ్రీనివాస్, గౌతమ్, అనీల్, వాసు, లక్ష్మణ్, రాజయ్య, మోహన్, జనేత్, దినేష్, మల్లికార్జున్, సుమంత్, హనుమంతు, ప్రసాద్, వెంకన్న, హరీష్, వంశీ, శేఖర్‌లు పాల్గొన్నారు.




## వట్టికొండ రజినికుమారి అందించిన సేవలు శాశ్వతం

చుంచుపల్లి, సెప్టెంబర్ 30 - (ప్రభాతవార్త):



గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలిగా, మహిళా సమాఖ్య నాయకురాలిగా వట్టికొండ రజినికుమారి ప్రజలకు, మహిళలకు అందించిన సేవలు శాశ్వతంగా ఉంటాయని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మండలంలోని గౌతంపూర్ ఏరియాలో గౌతంపూర్ పంచాయతీ సీపీఐ వార్డు సభ్యురాలు వట్టికొండ రజినికుమారి ప్రథమ వర్ధంతి సభలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఆమె స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. గౌతంపూర్, రుద్రంపూర్ కార్మిక ప్రాంతంలో పార్టీ విస్తరణకు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వట్టికొండ మల్లికార్జున్‌రావు, మిర్యాల రంగయ్య, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యుల వాసిరెడ్డి మురళి, జి.వీరస్వామి, వంగా వెంకట్, తోట రాజు, ఉమాయున్, రాములు, గట్టయ్య, రాంచందర్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో స్వచ్ఛభారత్

పాల్వంచ, సెప్టెంబర్ 30 - (ప్రభాతవార్త):



పాల్వంచలోని ప్రభుత్వ ఆస్పత్రిలో స్వచ్ఛందంగా డాక్టర్ నూకల సింధు సౌజన్యంతో, సీనియర్ జర్నలిస్టు కొప్పుల రవీందర్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో విపరీతమైన చెట్లు, పిచ్చిమొక్కలు పెరగడంతో దోమలు ఎక్కువగా వస్తున్నాయని, దీనివల్ల రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దోజర్‌తో చెత్తాచెదారాన్ని తీయించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ సోమరాజుదొరలు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు.

## సమస్యలు పరిష్కరించాలని ఆశాల మానవహారం

ములకలపల్లి, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త :



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత ఆరు రోజులుగా సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా శనివారం ములకలపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ వద్ద భారీగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశావర్కర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని విమర్శించారు. గత 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఆశాలకు వెంటనే జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీఐటీయూ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ ములకలపల్లిలో రాస్తారోకో, ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కీసరి జయ, నల్లి సుజాత, కొడిమె ఇందిర, శైలజ, రోశమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం ఎండిపోతుంటే...
# రూ.లక్షలు నీళ్లపాలేనా

-జీఎం కార్యాలయం సాక్షిగా పండ్ల మొక్కల పరిస్థితి ఇది
-నిర్వాసిత ప్రాంతాల్లో పెరగాల్సినవి చెట్లకింద సేదతీరుతున్నాయి
-పంపిణీకి సమయం..నాటేందుకు స్థలం లేదా..?





**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
సింగరేణి యాజమాన్యం ఓసీ ప్రభావిత నిర్వాసిత ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటేలనే సదుద్దేశ్యంతో రూ.లక్షలను వెచ్చించి ప్రతి ఏరియాకు పండ్ల మొక్కలను పంపిణీ చేసింది. ఏరియాకు వచ్చిన మొక్కలను పర్యావరణ అధికారి నేతృత్వంలో సింగరేణి ఓసీ ప్రభావిత నిర్వాసిత ప్రాంతాల్లోని ప్రజలకు పంపిణీ చేసి మొక్కలను నాటించాల్సిన బాధ్యత ఉంటుంది. ఇంత వరకు యాజమాన్యం చేస్తున్న కృషిని అందరూ అభినందించాల్సిందే కానీ ఇల్లెందు ఏరియాలో మాత్రం యాజమాన్యం లక్ష్యాన్ని నీరుగారుస్తుందనే చెప్పొచ్చు. ఏరియాకు వచ్చిన పండ్ల పూర్తిస్థాయిలో పంపిణీ చేయకుండా సాక్షాత్తు జీఎం కార్యాలయంలోని చెట్లకింద పడేసి సేదతీర్చుతున్నారు. సింగరేణిలో ప్రస్తుతం కీలకంగా ఉన్న పర్యావరణ విభాగం యాజమాన్యం నిర్ధేశించిన లక్ష్యానికి అనుగునంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంటుంది. కానీ ఇక్కడి అధికారులకు మొక్కల పంపిణీ కార్యాక్రమాన్ని తూతూ మంత్రంగా కానిచ్చి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని అందుకు జీఎం కార్యాలయంలో పడిఉన్న పండ్ల మొక్కలే సాక్ష్యమంటూ కార్మికులు పేర్కొంటుండటం అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. ఒక్కో పండ్ల మొక్క ఖరీదు రూ.180 నుంచి 200 వరకు ఉన్న క్రమంలో వందలాదిగా పడి ఉన్న మొక్కలతో యాజమాన్యం లక్ష్యం నీరుగారుతుండటంతో పాటు రూ.లక్షలు వృథాగా మారుతున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం జీఎం కార్యాలయం ఆవరణలోనేనా లేక మరే ఇతర ప్రాంతల్లో సైతం ఇలా మొక్కలను పంపిణీ చేయకుండా నాటకుండా పడేశారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మరో వైపు మొక్కలు సైతం నీడనిచ్చే మాకే నీడలో ఉంచి మా ప్రాణాలను తీయొద్దంటూ వేడుకొంటున్నట్లు దయనీయంగా చూస్తున్నాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఇప్పటికైనా పర్యావరణ అధికారులు యాజమాన్యం లక్ష్యాన్ని నీరుగార్చకుండా పండ్ల మొక్కలను పనికిరాకుండా చేయొద్దంటూ కార్మికులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే కేవలం ఇల్లెందు ఏరియానే కాకుండా మిగతా ఏరియాల్లోనూ పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమానికి సంబందించి ఉన్నతాధికారులు పర్యవేక్షించి రూ.లక్ష్యల సొమ్మును నీళ్లపాలు కాకుండా ఆకస్మిక తనిఖీలు చేపట్టి పర్యవేక్షించాలని కోరుతున్నారు.



## ప్రతివార్డులో అంతర్గత రోడ్లు పూర్తి చేయాలి

**- మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో ప్రభుత్వవిప్ రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:**
ప్రతివార్డులో అంతర్గతరోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు పూర్తిచేయాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీకి అవసరమైన అన్నిరకాల పనులకు నిధులు మంజూరు వచ్చాయని మున్సిపాలిటీ రూపురేఖలు మార్చాలని అన్నారు. మున్సిపాలిటీకి అమృత పథకం కింద రూ.17కోట్లు మంజూరు వచ్చాయని, ఈ నిధుల ద్వారా తాగునీటి కోసం బాలెన్స్ ఇంట్రా డ్రింకింగ్ వాటర్ప్రాజెక్టు పనులు పూర్తిచేస్తానన్నారు. టీయూఎఫ్ఐడీసీ ద్వారా మంజూరైన రూ.20కోట్లతో అంతర్గత రోడ్లు, డ్రైన్లు, పార్కు పనులతో పాటు చినరావిగూడెం రోడ్డుకు సెంట్రల్ లైటింగ్, జంక్షన్లో ఐమార్స్ లైట్లు ఏర్పాటుచేస్తానన్నారు. ప్రత్యేకంగా అంతర్గతరోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు రాష్ట్రప్రభుత్వం నిధులు పెద్దఎత్తున ఖర్చుచేస్తుందన్నారు. మంచినీటి ప్రాజెక్టు పెండింగ్ పనులను కూడా పూర్తిచేయాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు ఇచ్చిందన్నారు. మున్సిపాలిటీని అదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఈఈ తిరుమలేష్, డీఈ శ్రీనివాస్, ఏఈ సత్యనారాయణ, వర్క్ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదవాలి

**- ఇంటర్మీడియట్ జిల్లా విద్యా అధికారి బి.సులోచనారాణి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:**
విద్యార్థులు మంచి క్రమశిక్షణతో పాటు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యా అధికారి బి.సులోచనారాణి అన్నారు. ఆమె శనివారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్డే వేడుకల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకొని వాటిని సాధించడం కోసం నిరంతరం ఒక క్రమపద్ధతిలో శ్రమించాలన్నారు. తొలుత విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ యూసఫ్, పినపాక, ప్రభుత్వ పాల్టెక్నిక్ కళాశాలల ప్రధానాచార్యులు ఎన్.శేషుబాబు, రాజ్కుమార్, జేజీఎల్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్షిద్అహ్మద్, సర్పంచ్ బచ్చల భారతి, లయన్ పిల్లారిశెట్టి హరిబాబు, అధ్యాపకులు శ్రీనివాస్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పనిప్రదేశంలో రక్షణకే ప్రాధాన్యతనివ్వాలి



**- మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:**
పనిప్రదేశాలలో రక్షణకే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. తొలుత ఏరియా వర్క్షాప్ను సదర్శించి యంత్రాల మరమ్మత్తుల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం సింగరేణి ఏరియా ఆస్పత్రిని సందర్శించి ఎక్స్ రే, మెడికల్ల్యాబ్, ఆపరేషన్థియేటర్, మెడికల్ స్టోర్తో పాటు క్యాజువాలిటీ వార్డులను తదితర విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలవల్ల విద్యుత్ ప్రమాదాలు జరగకుండా కేబుల్వ్యవస్థతో పాటు సబ్స్టేషన్ల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందస్తుగా మరమ్మత్తులతో యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవచ్చునన్నారు. బొగ్గు ఉత్పత్తిలో మణుగూరు ఏరియాకు ఉన్న పేరును సుస్థిరం చేసుకోవాలన్నారు. 2022 సింగరేణి వ్యాప్తంగా సేఫ్టీ వీక్ సందర్భంగా ఏరియా వర్క్షాప్(మణుగూరు ఏరియా)కు మొదటి బహుమతి వచ్చినందున అభినందనలు తెలిపారు. ఆస్పత్రికి విచ్చేసే సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన వైద్యపరికరాలను ఎల్లప్పుడు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆస్పత్రి ఆవరణలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ చుట్టుపక్కల పచ్చదనాన్ని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, జీఎం(ఈఅండ్ఎం) ఫిజిరాల్డ్, ఎస్వోటూ డైరెక్టర్ కేశవరావు, ఏరియా ఇంజినీరు నర్సిరెడ్డి, పీకేఓసీ మేనేజర్ రాంబాబు, ప్రాజెక్టు ఇంజనీరు రవీందర్రావు, డి.శ్రీనివాసరావు, మధుసూదన్, రాజశేఖర్, శోభన్, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ అనురాధ పాల్గొన్నారు.

## కేటీఆర్ జిల్లాకు వస్తే అక్రమ అరెస్టులెందుకు?

**టీఆర్ఎస్ మంత్రులపై సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఫైర్**

**ఖమ్మం, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి కొడుక కేటీఆర్ జిల్లాకు వస్తే ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల కార్యకర్తలు బయట తిరగకూడదా.. మనది ప్రజా స్వామ్యమా, లేక రాచరికమా అని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఖమ్మంలో సీపీఎం, టీడీపీ, కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా మాట్లాడారు. ప్రజల్లో బీఆర్ఎస్కు నిజంగా అభిమానం ఉంటే అభివృద్ధి కార్యక్రమాలకు జనాన్ని కూలిచ్చి ఎందుకు పట్టుకొస్తున్నారని ప్రశ్నించారు. అభివృద్ధి కార్యక్రమాల పేరుతో కేటీఆర్ చేసిన పర్యటన ఎన్నికల పర్యటన మాదిరిగానే ఉందన్నారు. పైగా ఎప్పుడో ఏడాది క్రితం ప్రారంభమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ను, గోళ్లపాడు ఛానల్, పార్కులను మళ్లీ ప్రారంభించడం అనేది ఎన్నికల స్టంట్ మాత్రమే అని ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పట్ల కనీస గౌరవం లేదని, తాము ప్రజా ప్రతినిధులమని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలనేది మర్చిపోయి, అహంకారపూరితంగా, పెత్తందారులుగా, నియంతలుగా ప్రజలను అణిచివేసే వైఖరిని కొనసాగిస్తే ప్రజాస్వామ్యమే ప్రాణంగా భావించే ఖమ్మం జిల్లా ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# మంత్రి కేటీఆర్ పర్యటన దృశ్య మాలిక





















# అభ్యర్థి ఎవరైనా గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

**- మండల కాంగ్రెస్‌పార్టీ ఆత్మీయసమ్మేళనంలో సీనియర్ నాయకులు**



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:* మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం స్థానిక కిన్నెర కళ్యాణ మండపం నందు ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఎవరైనాసరే అందరం ఐక్యంగా సమిష్టికృషితో కాంగ్రెస్‌పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామన్నారు. పినపాక గడ్డ కాంగ్రెస్‌పార్టీ అడ్డా అని, ఎన్నిపార్టీలు పోటీచేసినా కాంగ్రెస్‌పార్టీదే విజయమని అన్నారు. కాంగ్రెస్‌పార్టీలో మొదటినుంచి కష్టపడి పనిచేసే కార్యకర్తలను, నాయకులను గుర్తించాలని, వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఖచ్చితంగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని, అరాచక బీఆర్ఎస్‌పాలనకు త్వరలోనే ప్రజలు బుద్దిచెబుతారని అన్నారు. తెలంగాణా ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి ఈ సారి కాంగ్రెస్‌పార్టీ గెలుపును బహుమతిగా అందజేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, పోలమూరి రాజు, బానోత్ లక్ష్మణ్, కురం రవి, వెలగపల్లి జాన్, నూరుద్దీన్, రామిరెడ్డి, పాల్వంచ రాములు, పగిడేరు సర్పంచ్ తాటి సావిత్రి, తాటి భిక్షం, కురం వీరన్న, పుట్టి రమణమ్మ, బోగినేని వరలక్ష్మి, బత్తుల వీరయ్య, సుకరి నాగరాజు, కంపా రవి, ఊకే వీరయ్య, సంపత్, తమ్మిశెట్టి సాంబశివరావు, బానోత్ అనిల్, శ్రీను, ముక్కెర లక్ష్మణ్, ఒరుగంటి ప్రసాద్, కొడెం సాంబశివరావు, చిట్టి మల్లేష్, రాణి, సతీష్, అంజయ్య, సంపత్, ఆరీఫ్‌పాషా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వస్తున్నా మీకోసం.. రేగన్న ప్రగతి బాట

**- పాటల సీడీ ఆవిష్కరించిన ప్రభుత్వవిప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు వస్తున్నా మీకోసం-రేగన్న ప్రగతిబాట పాటల సీడీని ఆవిష్కరించారు. బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో 5వ విడత అడ్మిషన్లకు ధరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:* మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో 5వ విడత స్పాట్ అడ్మిషన్ల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో అన్ని ట్రేడుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకోసం ఆన్‌లైన్ ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకొని ధరఖాస్తు ఫారంతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 9వ తేదీన ఐటీఐ కళాశాలకు వచ్చి నేరుగా సీటు పొందవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే సీటు కేటాయించినవారికి ఈ అవకాశం ఉండదని ఆయన తెలిపారు.

## సత్తాచాటిన ఎక్స్‌లెంట్ విద్యార్థులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:* ఇటీవల జోనల్, జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆటలపోటీల్లో ఎక్స్‌లెంట్ స్టార్ హైస్కూలు విద్యార్థులు సత్తాచాటారు. జోనల్‌స్థాయి ఆటలపోటీల్లో రన్నింగ్, డిస్కత్రో, వాలీబాల్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో తదితర విభాగాల్లో పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్‌షరీఫ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా, జోనల్ స్థాయిల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యాకూబ్‌షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## హామీల భయంతోనే కేటీఆర్ భద్రాచలం పర్యటన రద్దు చేసుకున్నారు

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:*



ముఖ్యమంత్రి కేసీఆర్ వందకోట్ల హామీతో పాటు ప్రతిపక్షాల భయంతో మంత్రి కేటీఆర్ భద్రాచలం పర్యటన రద్దు చేసుకున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలో నిర్వహించిన బీఎస్పీ అత్యవసర సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వరదబాధితులను పరామర్శించిన సందర్భంగా సీఎం కేసీఆర్ వెయ్యికోట్ల హామీతో ఎత్తైన ప్రాంతాలలో పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తామని, గోదావరి నదికి ఇరువైపులా కరకట్ట నిర్మాణం చేసి వరదముంపు నుంచి రక్షణ కల్పిస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయారన్నారు. తొలుత వందకోట్లు ఆ తర్వాత వెయ్యికోట్లు ఖర్చుచేస్తామని చెప్పినప్పటికీ వాటి ఊసే లేదన్నారు. ఇప్పటివరకు గోదావరి ముంపుకు గురైన పంటపొలాలకు నష్టపరిహారం కూడా ఇవ్వలేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి నల్లగట్ల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు కేవీరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.దామోదర్, బూర్గుల కరుణాకర్, జబ్బా కృష్ణ, పీకా మల్లేష్, డబ్లూసీ కుమార్, ఎస్కే.సలీం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార రథానికి ప్రత్యేక పూజలు



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:* మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచార రథానికి ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక పూజలు నిర్వహించి తానే స్వయంగా నడిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**– ముత్యాలమ్మగుడిలో పూజలు :** మణుగూరు పట్టణం సుందరయ్య నగర్ గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయంలో శనివారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.

## రుణమాఫీ వర్తించిన రైతులకు మరలా రుణాలు

**- మణుగూరు పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు**



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:* రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసినటువంటి రుణమాఫీ పథకం వర్తించిన రైతులకు మరలా రుణాలు ఇవ్వడం జరుగుతుందని మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పీఏసీఎస్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గం సమావేశం పాల్గొని మాట్లాడారు. రుణమాఫీ వర్తించిన రైతులతో పాటు కొంతమంది రైతులకు కొత్తగా రుణ సౌకర్యం కల్పించుటకు తీర్మాణించడం జరిగిందన్నారు. రుణమాఫీ పొందిన రైతులు ఖచ్చితంగా భూమి పాస్‌బుక్కు ఉండాలన్నారు. కొత్తరుణం పొందాలనుకునే రైతులకు ఏ బ్యాంకులో అప్పు లేకుండా ఉండాలని, భూమి పాస్‌పుస్తకం కూడా తప్పనిసరి అన్నారు. ఈ సమావేశంలో మామిడిపల్లి సీతారాములు, పిన్నమనేని మాధవి, ఎస్కే.హుస్సేన్, గుమ్మల రాంబాబు, ఉడతనేని రవికుమార్, కురం సతీష్, దావపల్లి శంకర్, తెల్లం నర్సింహారావు, పీఏసీఎస్ కార్యదర్శి జ్ఞానదాస్ తదితరులు పాల్గొన్నారు.

## పొర్లు దండాలతో అంగన్‌వాడీ టీచర్ల నిరసన

*అశ్వాపురం, సెప్టెంబర్30,(ప్రభాతవార్త).* తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గత 20రోజులుగా సమ్మెచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు శనివారం అశ్వాపురంలోని రామాలయంలో పొర్లు దండాలతో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ హేతుబద్ధమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు 20రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, ఇప్పటికైనా స్పందించి సత్వరమే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి అరుణ, టీచర్లు కోరెం శ్రీలత, హంసవేణి, రమాదేవి, విజయలక్ష్మి, నాగమణి, కళ్యాణి, విజయభారతి తదితరులు పాల్గొన్నారు.



## కొమరారం మండలసాధన ఉద్యమానికి సీతక్క మద్దతు



*ఇల్లందు రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాత వార్త*

కొమరారం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ మూడు సంవత్సరాల నుంచి చేస్తున్న ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ ములుగు ఎంఎల్ఏ దనసరి సీతక్క సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నూతన మండలంగా ఇల్లందు నియోజకవర్గంలో కొమరారం, బోడ్ని మండలంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తనుకు అనుకూలంగా ఉన్న చోట కొత్త మండలంగా, వ్యతిరేకంగా ఉన్న చోట ఒక విధంగా నూతన మండలాలుగా ప్రకటిస్తుందని, ఒక విధానం లేదని, పక్షపాత వైఖరి అవలంభిస్తుందని అన్నారు. కొమరారం మండల సాధన ఉద్యమానికి మద్దతు ప్రకటించినందుకు మండల సాధన కమిటీ కన్వీనర్ మోతిలాల్ సీతక్కకు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాలుగు సంవత్సరాలుగా కొమరారంని మండల ఏర్పాటు చేస్తామని మభ్యపెడుతుందని, రాష్ట్రంలో అనేక నూతన మండలంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం కొమరారం, బోడ్ని ఎందుకు ప్రకటించలేదో ఎమ్మెల్యే హరిప్రియ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మండల ఏర్పాటుకు మద్దతు ప్రకటించాలని, లేకుంటే రాజకీయంగా ఇబ్బంది తప్పదని తెలిపారు.

## దళిత మహిళకు దక్కిన అరుదైన గౌరవం

*అశ్వాపురం, సెప్టెంబర్30, ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మల్లెలమడుగుకు చెందిన దళిత మహళ తాళ్ళూరి దేవమణికి అరుదైన గౌరవం దక్కింది. ఆమె గాయకురాలు, సోషల్ సర్వీస్‌ను గుర్తించిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటి మరియు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడెమీ సంయుక్త ఆధ్వర్యంలో 2023సంవత్సరానికి సోషల్ సర్వీస్ మరియు సింగింగ్ విభాగంలో శనివారం తమిళనాడులోని చెన్నైలో ఐఎఓ-యుఎస్ఎ సంస్థ బృందం చేతలమీదుగా డాక్టరేట్ అందుకున్నారు.

## ఘనంగా పర్ణశాలల పండుగ మహోత్సవములు



*ఖమ్మం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :*

లోక రక్షకుడు యాషువ మస్సీయ జన్మదినమే పర్ణశాలల పండుగ అని యావే సమాజ ప్రార్ధన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాషువ మస్సీయ జన్మదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలో పర్ణశాలల పండుగ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పాస్టర్ రత్నపాల్ మాట్లాడుతూ.... పాప పరిహారార్దమై మానవులు చేసిన పాపాలను తొలగించి, సత్యం గూర్చి సాక్ష్య మిచ్చుటకే యాషువ మెస్సీయ ఈ లోకములో జన్మించెనని అన్నారు. ఆయన జన్మదినాన్ని గుర్తు చేసుకొని ఆచరించడమే పర్ణశాలల పంగుగ పరమార్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ వివేక్, బాసింగు ప్రసాద్, మోదుగు మెసే, వడ్లమూడి ప్రశాంత్, పౌలు (రూప), కొరకొప్పుల డేవిడ్, అంబోజి జీవరత్నం, వంగూరి ఏలీయా, డా॥ పాలడుగు జీవన్, మునగాల మనోహర్, కుక్కల సామేలు, వి సామేలు, దానియేలు, దునుకు వేలాద్రి, మనోహ, పాలడుగు అనిత, కొరకొప్పుల సునీత, రిబ్కా, రూతు, స్వరూప, సుజాత, కళమ్మ, పుష్పమ్మ, ఎస్తేరు, వంగూరి సౌజన్య, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## స్వార్థప్రయోజనం కోసమే ఎన్నికలు



*ఇల్లందు, అర్బన్, సెప్టెంబంర్30:*

ఎన్నిక కాల పరిమితి ముగిసాక యాజమాన్యం అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కలిపించినప్పుడు ఎన్నికలు ఎవరి కోసం నిర్వహిస్తున్నారోతెలపాలని ఇఫ్టూ అనుబంధ జీఎల్‌భికేఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు నాగేశ్వరరావు యాజమాన్యన్ని ప్రశ్నించారు. శనివారం వారి కార్యాలయంలో జరిగినసమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, 2017లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగగ కాలపరిమితి ముసినప్పటికి ఎన్నికలు నిర్వహించటం లేదనిఇతర సంఘాలు ఆందోళన నిర్వహించగా ఎట్ట కేలకు అన్ని సంఘాలకు సమాన హోదా కలిపించారన్నారు. కార్మికుల సమస్యలపై ప్రశ్నించే మాలాంటిసంఘాలను గేటు బయటే ఉంచుతున్నట్లు ఆరోపించారు. నమ్మి ఓట్లు వేసి గెలిపించిన కార్మిక సంగం యాజమాన్యానికి తొత్తుగా మారిందన్నారు. దీన్నిదృష్టిలో పెట్టుకో రాబోవు కాలంలో జరిగే ఎన్నికల్లో పాలకవర్గ సంఘాలకు తగిన బుద్ధి చేప్పాలాని ఆర్ఎల్‌సీ పూనారాలోచించి ఎన్నికలు వాయిదావేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సారంగపాణి, డి ప్రసాద్, సురేష్‌లు పాల్గొన్నారు.

## ఇల్లెందు కోర్టును తనిఖీ చేసిన జిల్లా న్యాయమూర్తి



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు ప్రిన్సిపల్ సివిల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాన్ని జిల్లా న్యాయమూర్తి వసంత్ పాటిల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీకి వచ్చిన జిల్లా న్యాయమూర్తి వసంత్‌పాటిల్‌కు ప్రిన్సిపల్ సివిల్ జూనియర్ సివిల్ జడ్జి చంద్రికరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. జిల్లా న్యాయమూర్తి కోర్టు రికార్డులను పరిశీలించిన అనంతరం పిడిఎం కోర్టు, అడిషనల్ కోర్టు భవనాలను చూశారు. ఇల్లెందు ఫారెస్టు గ్రౌండ్ నందు నిర్మించబోయే భవన స్థలాన్ని పరిశీలించి త్వరలోనే నిధులను మంజూరు చేసి కొత్తకోర్టు నిర్మాణాలను చేపడతామని తెలిపారు. ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ బాడీ జిల్లా న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిడిఎం న్యాయమూర్తి బి,రామారావు, ఇల్లెందు పిడిఎం న్యాయమూర్తి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి, జిల్లా కోర్టు ఏవో అనిత వాణి, ఇల్లెందు బార్ అసోసియోషన్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాశ్, ట్రెజరర్ కే.ఉమామహేశ్వర్‌రావు, సీనియర్ న్యాయవాది దంతాల ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లెందు వర్క్‌షాప్‌లో ఖాళీలను భర్తీచేయాలి



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు ఏరియా వర్క్‌షాప్‌లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్‌లో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, నాయకులు వర్క్‌షాప్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. వర్క్‌షాప్‌లో ఫిట్టర్, మిషనిస్టులు, టర్నర్‌ల, హెల్పర్ల, వెల్డర్ల కొరత ఉన్నట్లు పేర్కొన్నారు. ఔట్‌డోర్ వెల్లే టెక్నిషియన్లకు హెల్పర్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. యాజమాన్యం సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి భూషనన్, ధర్మయ్య, అన్వర్, ఫరీద్ పాల్గొన్నారు.




## కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాట వర్తింప చేయాలి



*ఇల్లందు, అర్బన్ సెప్టెంబర్30, ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల సైతం వాటా వర్తింప చేయాలని ఇఫ్టూ అనుభంద సింగరేణి కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్‌షావళి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగ అయన మట్లాడాతూ, యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరన్నారు. నాలుగేళ్ళుగా సీఎంపీఎఫ్ లెక్కలు కూడా చెప్పకుండా జాప్యం చేస్తుందన్నారు. హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని సూప్రిం కోర్టు సూచించినప్పటికి ఇప్పటి వరకు చెల్లించకపోవటం దుర్మార్గమైనచర్య అన్నారు. ఇప్పటికైన కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ ధర్నాలో పాయం వెంకన్న, గురునాథం, శ్రీను, వెంకటరమణ, దుర్గ, లింగమూర్తి, చారి, శ్యామంత్ తదితరులు పాల్గొన్నారు.

## వేతానికి మించి పనులు చేయిస్తున్నారు



*ఇల్లందు, అర్బన్, సెప్టెంబం30, ప్రభాతవార్త:*

ఆశా కార్యకర్తలతో వేతనానికి మించిన పని చేయించుకుంటు శ్రమదోపిడికి గురిచేస్తున్న ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పాలని ఆశా కార్యకర్తలకు ఎన్డీరాష్ట్ర నాయకుడు అవునూరి మధు పిలుపు నిచ్చారు. గత వారం రోజులగా ఆశాకార్యకర్తలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడూతూ, చాలిచాలని వేతనంతో వెట్టి చాకిరి చేస్తున్న తమకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తు ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు అనే సంవత్సరాలుగా ఆశాకార్యకర్తలు వెట్టిచాకిరి చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైన ఆలోచించి కనీస వేతనంఅందించటంతో పాటు అన్ని రకాల సదుపాయాలను అందించాలన్నారు. వీరు చేస్తున్న అందోళన కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నరు.

## గాంధీ జయంతి రోజు నిరసన : ముద్రగడ వంశీ

*ఇల్లందు, అర్బన్, సెప్టెంబంర్30:*



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆరెస్టును నిరసిస్తు టీడీపీ అధ్వర్యంలో గాంధీ జయంతి రోజున ధర్నా నిర్వహించనున్నట్లు టీడీపీనియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ తెలిపారు. శనివారం విలేకర్లతో మాట్లాడూతు, రాజకీయ కుట్రలో భాగంగానే అరెస్టు చేశారన్నరు. రాబోవు ఎన్నికల్లో గెలవలేరనే భయంతోనే అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన చివరికి ధర్మం గెలుస్తుందన్నారు. ఇదిఇలా ఉండగ గాంధీ జయంతి రోజు నిర్వహించే నిరసనలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలన్నారు.

## మిషన్ భగీరథ బిల్లులను చెల్లించాలి

*మహబూబాబాద్‌టౌన్, సెప్టెంబర్30, ప్రభాతవార్త*

పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ బిల్లులను వెంటనే చెల్లించాలని మిషన్ భగీరథ కాంట్రాక్టర్ల సంఘం జిల్లా కన్వీనర్ చిట్టోజు రవీంద్రాచారి ప్రభుత్వాన్నికోరారు. గత 2017నుండి మహబూబాబాద్ జిల్లాలో మిషన్ భగీరథ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేశామన్నారు.

## 3న నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తాం - పరిశీలించిన ఎమ్మెల్యే వనమా



**కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:**
సింగరేణి భూ నిర్వాసితులకు, రైల్వే నిర్వాసితులకు వచ్చేనెల 3వ తేదీన ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎస్ఆర్టిఈ నగర్, మాయాబజార్,



వనమా నగర్, రైల్వే బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. వెంటనే వారికి గృహలక్ష్మీ పథకం కింద ఇళ్లను కూడా మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీ బదావత్ శాంతి, కౌన్సిలర్ పరమేష్ యాదవ్, ధర్మరాజు, అంబుల వేణు, కో ఆప్షన్ మెంబర్ దూడల బుచ్చయ్య, సర్పంచ్ రాందాస్, నవీన్, బీఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, ఎంఏ రజాక్, టీబీజీకేఎస్ నాయకులు ఎండీ రజాక్, మండల అధ్యక్షుడు ఉమర్, అనుదీప్, కేకే శ్రీను, పోస్టాఫీస్ వాసు, ప్రసాద్, బాచి, యాకయ్య, నిమ్మల సాగర్, తొగరు రాజశేఖర్, చిరంజీవి, అశోక్, మున్నా, రాజుగౌడ్, రామన్, భవాని, కర్రీ అపర్ణ, సింగరేణి ఎస్టేట్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఫోటో గ్రాఫర్ కుటుంబ సభ్యులకి హెల్త్ కార్డులు ఉచిత వైద్యం

### పొంగులేటి శ్రీనన్న భరోసా




**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :**
ప్రతి ఫోటో గ్రాఫర్ మారుతున్న కాలంతో పాటు తమ వృత్తిని అయిపోయిందని, పెంచుకోవాలని అక్టోబర్ 6,7,8వ తేదీల్లో హైదరాబాదులో జరిగే ఫోటోగ్రఫీ ఎక్స్పో కార్యక్రమానికి ప్రతి ఫోటో గ్రాఫర్ హాజరై మారుతున్న టెక్నాలజీలో ఫోటోగ్రఫీలో వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు చావా శివరామకృష్ణ అన్నారు. తిరుమలాయపాలెం మండలం కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన ఫోటో గ్రాపర్ల సమావేశంలో మండల అధ్యక్షులు బోడపట్ల సతీష్ అధ్యక్షతనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎక్స్పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తిరుమలాయపాలెం ఫోటోగ్రాఫర్ల కుటుంబ సభ్యులందరికి ఉచితంగా పొంగులేటి శ్రీనన్న ఆధ్వర్యంలో హెల్త్ కార్డులు ఉచిత వైద్యం అందించబడుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఫోటో గ్రాఫర్ తమ ఆదార్ కార్డు ఫోటో సంబందిత ఫోటో గ్రాఫర్‌కి ఏ ఆపద వచ్చినా పొంగులేటి శ్రీనన్న ఆదుకుంటారని ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్‌లో వారికి ఉచిత వైద్యం అందించబడుతుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో పాలేరు నుండి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పోటీ చేస్తున్నందున ప్రతి ఒక్కరు ఆదరించి ఆయన గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొంపప్పుల అశోక్, కో ఆప్షన్ సభ్యులు సైపుద్దీన్, మండల ఫోటో గ్రాఫర్ అధ్యక్షుడు బోడపట్ల సతీష్, సీనియర్ ఫోటో గ్రాఫర్ ఎల్ ప్రవీణ్‌కుమార్, ఎల్ కిషోర్, కొండ్రు రమేష్, మెట్టు రుద్రరాజు, బాదావత్ సందీప్, ఎస్‌కె సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రాయపూడి నవీన్ బిఆర్ఎస్‌లో చేరిక



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి నవీన్ శనివారం రాత్రి కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన సర్పంచ్ రాయపూడి నవీన్‌కు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి గులాబి కండువాను కప్పి పార్టీలోకి స్వాగతం చెప్పారు. అలాగే, మంగాపురంతండా గ్రామంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధరావత్ నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి గులాబి కండువాను కప్పి బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, మంగాపురంతండా, అమ్మగూడెం, రాజేశ్వరపురం గ్రామాల సర్పంచ్‌లు భూక్య సుధాకర్, గండు సతీష్, దండా పుల్లయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు మారగాని పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరి దశదినకర్మకు బియ్యం అందజేత



**కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ కాంగ్రెస్ నాయకులు తేజావత్ హుస్సేన్ సతీమణి 1వ,వార్డు మెంబర్ తేజావత్ ఈశ్వరి ఇటీవల మరణించగా ఆమె దశదినకర్మకు 50కేజీల బియ్యంను కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్ శనివారంసహాయంగా అందజేశారు.గ్రామ శాఖ అధ్యక్షులు ఆలోత్ లక్కు చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఆలోత్ ప్రేమ్‌కుమార్, హట్కర్ కిషన్, ఆలోత్ వీరన్న, బానోత్ సంతు, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆలోత్ మోహన్, తేజవత్ సక్రు, బాలు, ధర్మ, బోడి, రంగి తదితరులు పాల్గొన్నారు.

## 1743మంది రైతులకు రుణమాఫీ

### 876 మంది రైతులకు రూ.కోటి 96లక్షలు పంపిణీ

### కామేపల్లి సొసైటీ చైర్మన్ తీర్ధాల చిదంబరరావు



**కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని 1748మంది రైతులకు ప్రభుత్వం రుణాలను మాఫీ చేసిందని సొసైటీ చైర్మన్ తీర్ధాల చిదంబరరావు అన్నారు.శనివారం సొసైటీ ఆవరణంలో నిర్వహించిన మహాజన సభలో ఆయన ప్రసంగించారు.876మంది రైతులకు రూ.కోటి 95లక్షల రుణాలను అందజేయడం జరిగిందని తెలిపారు.రైతులు బ్యాంకు సేవలను, ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు.బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. సభలో 2022-23 ఆడిట్ నివేదిక, ఏప్రిల్ 21 నుండి ఈ నెల 29వరకు జమ, ఖర్చులు, సవరణ చేసిన మోడల్ బైలపై సమీక్షించారు.తగు కార్యాచరణ ప్రణాళికను కూడా రూపొందించారు.ఈ సభలో సొసైటీ ఉపాధ్యక్షులు కాట్రాల రోశయ్య, సీఈవో గాదె నాగయ్య, డైరెక్టర్లు సకినాల శ్రీను, తమ్ములపల్లి వీరయ్య, బట్టు పెంట్యా, భూక్యా జైత్రాం,రైతులు కాట్రాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
సత్తుపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపలను మరియు ప్రారంభోత్సవాల కార్యక్రమాలకు విచ్చేసిన ఐటిశాఖ, పురపాలకశాఖ మాత్యులు కె. రామారావును అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును శనివారం ఆయనను మర్యాధ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోని గృహలక్ష్మీ పథకం ద్వారా ఎంపికైన నియోజకవర్గానికి 3వేల ఇళ్లు మంజూరయ్యాయని, ఈ నియోజకవర్గం గిరిజన నియోజకవర్గం కావడంతో అదనంగా మరో 3 వేల ఇల్లు ఇవ్వాలని , అలాగే సీసీ రోడ్లు నిర్మాణం కోసం దమ్మపేట మండలంలోని అంకంపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల భవనం కోసం రూ. 10 నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మెచ్చా మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రాలు అందజేశారు. దీనిపై మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా ఏర్పాటు చేస్తామని అన్నారు.

## చంద్రబాబు అరెస్టును ఖండించిన టీడీపీ నాయకులు



**దమ్మపేట ఏజెన్సీ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
జాతీయ తెలగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు దమ్మపేట మండల కేంద్రంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ ద్విచక్ర వాహనాలపై ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి భద్రం, గడ్డిపాటి సత్యనారాయణ, అల్లాడ అప్పారావు, పెనుకెలపాటి కృష్ణ, హరి చౌదరి, బోగి సత్యం మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు



**కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
కామేపల్లిలో ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో పోలీసులు నాయకులను ముందస్తుగా శనివారం అరెస్టు చేశారు.ప్రజాపంథా, న్యూడెమోక్రసీ పార్టీలకు చెందిన నాయకులు ఎన్‌వి రాకేష్, కోలా లక్ష్మీనారాయణలను పోలీసులు ఖమ్మం జిల్లా పర్యటనకు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రావడంతో ముందస్తుగా అరెస్ట్ చేశారు.అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై వారిని విడుదల చేశారు.కాగా అక్రమ అరెస్టులను వారు నిరసించారు.అక్రమ అరెస్టులతో ఉద్యమాలను సర్కార్ ఆపలేదన్నారు.

# స్దానిక సంస్ధల జవాబుదారితనానికి పౌర హక్కులపై అవగాహన



**కారేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** ఫౌర హక్కుల విషయంలో స్దానిక సంస్ధలు జవాబుదారితనానికి వీలుండే విధంగా పౌరులకు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సింగరేణి మండల ఎమ్మార్వో వంకాయల సురేష్‌కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్ శనివారం పేర్కొన్నారు. మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు అధ్యక్షతన పౌర హక్కులపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సేవలకు సంబంధించి పౌరులను శక్తివంతం చేయడం ఎటువంటి పక్షపాతం లేకుండా సేవల నాణ్యతను మెరుగుపరచడం పౌరుల అంచనాలకు ఎటువంటి వివక్ష లేకుండా పౌరులకు పంచాయితీ అందించే వివిధ రకాల సేవలను తెలుసుకోవాలన్నారు. సేవకు షరతులు కాలపరిమితిని నిర్ణయిస్తూ పౌర హక్కులు అమలులోకి వస్తాయని తెలిపారు. గ్రామ సభ ఆమోదంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలను అందించడానికి అమలు జరిగే నిబంధనలు, వీటిని అందించే కాలపరిమితితో పంచాయితీలు తరగతులు వారీగా పౌర హక్కులకు రూపకల్పన చేస్తాయని ఆయన వివరించారు. పారదర్శకంగా సమర్దవంతంగా మెరుగైన సేవలకు అందించి అభివృద్దిని సాదించాలన్న లక్ష్యంతో పౌర సేవల పట్టికకు రూపకల్పన జరిగింది. సేవల రూపకల్పన, వాటిని ప్రజలకు అందించే అంశంలో స్దానిక సంస్ధలు జవాబుదారితనంతో పనిచేసే విధంగా చూడడానికి వీటికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. అందిస్తున్న వివిధ సంక్షేమ పధకాలు అర్హులైన వారందరూ పొందే విధంగా పౌరులు అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బడుగు, బలహీన వర్గాల వారంతా వివిధ చట్టాలు, పథకాలు, పౌర సేవల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అక్టోబర్ 4వ తేదీన పౌర హక్కులపైన పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులను ఓటర్స్ సరిదిద్దుకోనే చివరి అవకాశం ఉన్నదని, 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సురేస్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూక్య నిరంజన్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణ, ఐకెపి లక్ష్మీ, రేషన్ డీలర్ వీరభద్రం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్ పర్యటనలో పాల్గొన్న వైరా మండల నాయకులు



**వైరా, సెప్టెంబర్30, ప్రబాతవార్త:** కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో గోద్రెజ్ కంపెనీ వారి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ఐటి శాఖామంత్రి కెటిఆర్ ప్రారంభించారు. కెటిఆర్, రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి నామా నాగేశ్వరరావులకు మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ రూ. 250కోట్లతో నిర్మాణం చేపట్టనున్న గోద్రెజ్ కంపెనీ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఐటి శాఖామంత్రి కెటిఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఐదు విప్లవాలు హరిత, శ్వేత, గులాబి, గ్రీన్ గ్రాస్, నీటి విప్లవాలు కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని, వచ్చే అసెంబ్లీ ఎనిననకల్లో బానోతు మదన్‌లాల్‌ను గెలిపించాలని అన్నారు. వైరా నియోజకవర్గంలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయడం గొప్ప విశేషం అని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఒక వరం లాంటిదని, ఈ ఫ్యాక్టరీ వలన రైతులకు నిరుద్యోగులకు 3వేల మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెటిఆర్ పర్యటన విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

**వైరా, సెప్టెంబర్30, ప్రబాతవార్త:** కొణిజర్ల మండలం అంజనాపురం వద్ద పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐటి పురపాలక శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్ధసారధిరెడ్డి పర్యటన విజయవంతం చేసిన ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు, బందోబస్త్ నిర్వహించిన పోలీస్ అధికారులకు పేరుపేరునా ప్రతిఒక్కరికి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి బానోతు మదన్‌లాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## నిత్యావసర వస్తువుల పంపిణీ



**వైరా, సెప్టెంబర్30, ప్రబాతవార్త:** సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ద్వారా బాలాజినగర్ వైరా నందు పలు కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాలతిదాస్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అవసరంలో ఉన్నవారికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి భవిష్యత్తుపై భరోసా కల్పించే అవకాశంం మాకు కలగడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా కార్యవరనగ సభ్యులుఏనుగు సుమన్‌బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జి పుల్లారావు, సంస్థ ప్రతినిధులు, ఎంపి.దాస్, నివేదిత, జాహ్నవి, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టలతో కమ్యూనిస్టుల పోరాటాలను ఆపలేరు: బాబు

**కొణిజర్ల, సెప్టెంబర్30, ప్రబాతవార్త:**



ఖమ్మం జిల్లాలో శనివారం రాష్ట్ర ఐటి శాఖామంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్‌లో భాగంగా స్థానిక కొణిజర్ల మండలం సిపిఐ నాయకులను అరెస్ట్ చేశారు. ఈ అరెస్టలను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మాజీ జెడ్పిటిసి ఎర్ర బాబు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టులను అక్రమంగా అరెస్ట్ చేసినంత మాత్రాన ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, ప్రజా పోరాటాలను ఆపలేదని అన్నారు. 2018 ఎనినకల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ఖమ్మం జిల్లా ప్రజలను మరోసారి మోసం చేయలేరని ఇక్కడ రాజకీయ చైతన్యవంతమైన ప్రజలని తెలిపారు. ఇప్పటికైనా 2023 డిసెంబర్ వరకు రైతులకున్న బ్యాంకు రుణాలను తక్షణమే మాఫి చేసి అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఇవ్వాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, ముఖ్యంగా అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఐ మండల నాయకులు స్వర్ణ రమేష్, తోటపల్లి సీతారాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**కారేపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** సింగరేణి మండల కేంద్రంలో కారేపల్లి సెంటర్‌లో గత 3రోజులుగా ఆశ మధ్యాహ్నం భోజన వర్కర్ల రిలే నిరాహారదీక్ష శిబిరాలను శనివారం న్యూడెమోక్రసీ నాయకులు వై ప్రకాష్ జానకిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కనీస వేతన చట్ట ప్రకారం రూ. 26వేలు వేతనం ఇవ్వాలన్నారు. పీఎప్ ప్రమాధ భీమా, ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యం, ఉద్యోగ భద్రత ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వానలి, వారికి రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులందరికి పర్మినెంట్ కార్మికులుగా గుర్తిస్తామని చెప్పి దానిని ఇంత వరకు అమలు చేయకపోవడం విచారకరమన్నారు. రాబోయే ఎన్నికలలో గెలిసి గద్దెనెక్కటానికి ప్రజల సమస్యలను కార్మికుల సమస్యలను మరిచిపోయి ప్రచారంలో మునిగిపోయినారని, రాష్ట్రంలో ఉన్న కార్మికులందరినీ వెట్టిచాకిరి చేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న కార్మికులందరూ దీనిని గుర్తించి కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలలో భాగస్వాములై ముందకు సాగాలని పిలుపునిస్తూ వారికి సంపూర్ణ మద్దతు పేర్కొన్నారు.

## సమ్మె శిబిరాలు సందర్శన



**కారేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** సమస్యల పరిష్కారానికి సమ్మె చేయిస్తున్న ఆశా, మధ్యాహ్నం భోజన కార్మికుల సమ్మె శిబిరాలను తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వజ్జ రామారావు, దుగ్గి కృష్ణలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.... మధ్యాహ్నం భోజన కార్మికులు, ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న కనీస వేతనం, పనిభారం, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు, ప్రమాదభీమా వంటి సమస్యలు న్యాయమైనవని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఆశా కార్యకర్తలు, మధ్యాహ్నం భోజనం కార్మికులతో పాటు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ముందుండి పోరాడుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సంఘీభావం తెలుపుతుందన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో సీఐటీయు నాయకులు శాంతయ్య, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సీఐటీయు అధ్యక్ష కార్యదరుశ్రలు దుగ్గి పాపారాణి, సోమందుల నాగమణి, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు తలారి విజయకుమారి, బేబీ, రాణి, పద్మ, తెలంగాణ మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మంగతాయి, నర్సమ్మ, స్వరూప, విక్టోరియా, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కమల, కళ్యాణి,కుమారి, సరస్వతి, ఈశ్వరి, గమ్లి, పద్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి

*తల్లాడ, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త*

మంత్రి కేటీఆర్ ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం జిల్లాలో వామపక్ష పార్టీ నాయకులను, విద్యార్థి యువజన సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయటానికి నిరసిస్తూ తల్లాడ పట్టణంలో సిపిఎం, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన తల్లాడలో నిరసన ప్రదర్శన చేసి, బస్టాండ్ సెంటర్ నందు రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే ప్రజా నాయకులను ఇలా నిర్బందించటం ఎంత వరకు సబబు అన్నారు. తక్షణమే అక్రమంగా అరెస్టులు చేసిన వామపక్ష విద్యార్థి యువజన నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు పులి



కృష్ణయ్య, పులి వెంకట నరసయ్య, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, కృష్ణయ్య, అనుమోలు కృష్ణయ్య, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి కొండె వెంకటేశ్వర్లు, డి. శ్రీనివాసరావు, మేడి కృష్ణయ్య, కటికి వెంకటేశ్వర్లు, మేడి గోపి, మూకర భూషయ్య, బాలు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ సిద్ధం

*కల్లూరు, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త*

కల్లూరులోని స్త్రీ శక్తి భవనంలోకి శనివారం బతుకమ్మ చీరలు చేరాయి. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన మహిళలకు బతుకమ్మ చీరలు 16209 పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ రవికుమార్, ఏపిఎం వెంకట్రామారావులు తెలిపారు. అక్టోబర్ 4వ తేదీ నుండి గ్రామాల్లో గ్రామ సమాఖ్యలు, విఓఏలు, రేషన్ డీలర్లు, పంచాయితీ కార్యదర్శులు ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయితీలో పంపిణీ జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మహిళలు



సహకరించాలని తహశీల్దార్ కోరారు.

# ఆగని భూ అక్రమార్కులు...

### - ఆ భూమిపై కన్ను వేసింది ఎవరు.? - గతంలోను ఇదే తంతు...
### - అధికారులా ఆదేశాలను బేఖాతరు చేసిన కబ్జాదారులు - కట్టడాలను కూల్చివేసిన రెవెన్యూశాఖ

*కొత్తగూడెం, (ప్రభాతవార్త:*

'సింగరేణి' సంస్థకు చెందిన కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేసిన వారిపై అధికారులు ఆరా తీసేందుకు రంగం సిద్ధం చేశారు... అధికారులు విచారణ జరిపించారు... అధికారులు చూసి పెన్సింగ్ వేయించారు... అయినా కబ్జా దారుల అక్రమాలు ఆగడం లేదు... ఇదంతా జరిగింది ఏడాది పూర్తి అయింది. గత ఏడాది





ఆగస్టు నెలలో కోట్ల విలువైన భూమి అక్రమార్కుల చేతిలో చిక్కుతోందని 'వార్త' దినపత్రిక ప్రచురితం చేయగా అధికారులు విచారణ జరిపించారు. అయితే ఏడాది అయిన తర్వాత మరలా అక్రమార్కులు తెరపైకి వచ్చారు. మరలా తమ బుద్ధిని చూపించారు. ఏకంగా పెన్సింగ్‌ను తొలగించి రూములు కట్టే పనిలోనే పడ్డారు. ఎందుకంటే ఆ భూమి కోట్ల విలువైంది కాబట్టి ఆ భూమిపై కన్ను వేశారు. గతంలో అధికారులు వచ్చి అడ్డుకుంటే తోకముడిచిన వారు మరలా ఏడాది తర్వాత రంగంలోకి దిగారు. అసలు నిజం ఏంటంటే ఈ భూమిపై మున్సిపల్ మహిళా కౌన్సిలర్ల భర్తలే కీలకం కావడంతో దర్జాగా భూమిని కబ్జా చేసేందుకు మరలా రంగప్రవేశం చేసినట్లు చెప్పారు. అందుకనో ఏమో కానీ అధికారులు తెలిసినా కానీ వారు కూడా ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించిన రూ.2 కోట్ల భూ కుంభకోణం వ్యవహారం ఏడాది తర్వాత మరలా తెరపైకి రావడంతో అందరూ అవాక్కయ్యారు. అయితే ఈ విషయాన్ని ముందే పసిగట్టి వార్త దినపత్రికలో 'సింగరేణి భూమిపై రాబంధులు' అనే శీర్షికన ప్రచురించింది.. దీనిపై కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించారు. కొత్తగూడెం సీఎంపీఎఫ్ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలం సింగరేణిదేనని భావించిన రెవెన్యూ అధికారులు ఈ భూమి స్వాధీనానికి వెనుకబడుగు వేస్తూ వస్తున్నారు. అందుకే ఆ భూమిని ఎవరూ పట్టించుకోలేదు. దీనివల్ల కబ్జాదారులకు మరింత పట్టు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపద్యంలోనే తాజాగా శనివారం నాడు రెవెన్యూ అధికారులు కట్టడాలను యంత్రాల సాయంతో కూల్చివేశారు.

- పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటాం:



పుల్లయ్య, తహసీల్దార్, కొత్తగూడెం

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినా, ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా ఊరుకునేది లేదు. పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటాం. ఆ స్థలం చుట్టూ పెన్సింగ్ వేశాం. అయితే ఆ పెన్సింగ్ తొలగించి రూములు కడుతున్న సమాచారం కావడంతో సిబ్బందితో అక్కడికి వెళ్లి వాటిని కూలగొట్టించాం. అయితే దీనిపై మరింత లోతుగా విచారణ జరిపించి బాధ్యులు ఎవరైనా సరే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

# చంద్రబాబు ఆణిముత్యంలా బయటికి వస్తారు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - (ప్రభాతవార్త:*

చంద్రబాబు నాయుడు ఆణిముత్యంలా బయటికి వస్తారని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి కనుకుంట్ల కుమార్ అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేకు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొత్తగూడెంలో విజిల్స్‌తో మోత మోగించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీలు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో శునకానందం పొందుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. 14 సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, పేద ప్రజల కోసం కృషి చేసిన వ్యక్తిని, సరైన కారణాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా విమర్శించారు.



తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సత్తుపల్లి వార్త

## జిల్లా స్థాయి క్రీడలకు బాలభారతి ఎంపిక



*తల్లాడ, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త*

స్థానిక బాల భారతి విద్యాలయంకు చెందిన విద్యార్థులు ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పాఠశాల జోనల్ క్రీడల్లో జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. కె. నిఖిత, వాలీబాల్ అండర్-17, సి. హెచ్. శ్రావణి లాంగ్ జంప్, పి. కావ్య కోకో అండర్ 14, యస్. నిశాంత్ అండర్ 17 వాలీబాల్, సయ్యద్ నజీర్‌పాషా కబడ్డీ అండర్ 17, పి. ఉదయ్ కుమార్ అండర్ 17 కబడ్డీ, ఎస్‌కె. సూరజ్ అండర్ 17 కోకో, జి. భిక్షరావు అండర్-14 వాలీబాల్, ఎం. సుమ ఖో ఖో అండర్ 14 తదితర విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కాగా ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, కెఎస్ఎం విద్యాసంస్థ కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపల్ తాళ్ళూరి రామారావు, పీఈటీలు సైదా, సతీష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి



*తల్లాడ, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త*

కరోనా సమయంలో ప్రాణాలను తృణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తే ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె సమ్మె శిబిరంలోనే మండుటెండలో భోజనం చేసే పరిస్థితికి ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆశా కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజుల నుండి తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తుండగా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తమ ఆందోళనలను చులకన భావంతో చూడటం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా ఎంచుకుని సేవ చేయగా ఎన్నికల సమయంలోనైనా తమ సమస్యలు పరిష్కరిస్తారని ఆశించగా తమ ఆశలు ఆవిరి అయ్యాయని వారు ఆవేదన వెల్లబుచ్చారు. సమ్మె చేస్తున్న కార్యకర్తలకు సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ సంఘీభావం తెలిపి, ప్రభుత్వం ఇప్పటికైనా ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## రేషన్‌కు ఈకేవైసి తప్పనిసరి- ఆర్డీఓ

*కల్లూరు, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త*



ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ దుకాణాల నుంచి బియ్యం తీసుకునేందుకు ఈకేవైసి తప్పనిసరి అని ఆర్డిఓ అశోక్ చక్రవర్తి అన్నారు. రేషన్ దుకాణాల్లో అప్డేట్ చేసిన ఈ పాస్ మిషన్ల ద్వారా కార్డులో నమోదైన వారం దరి వేలిముద్రలు తీసుకునే వారి వివరాలు నమోదు చేసుకునే ప్రక్రియ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా కొనసాగుతుంది. రాష్ట్రంలో కూడా ఈకేవైసి సెప్టెంబర్ నెల ఐదో తేదీ నుండి నడుస్తుంది. వేలి ముద్రలు వేయకుంటే రేషన్ కార్డులో పేరు ఉండదు అనే ప్రచారం జరుగుతుంది. జిల్లా, మండల, ఇతర రాష్ట్రాల్లో ఉన్న వారు కూడా వచ్చి ఈకేవైసి కోసం రేషన్ దుకాణాల వద్ద పేర్లు నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కూడా వేలిముద్రాలు తీసుకోవాల్సిందిగా అన్ని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. దీంతో డివిజన్‌లోని రేషన్ దుకాణాల్లో వేలిముద్రలు డీలర్లు తీసుకుంటున్నారు. డివిజన్ పరిధిలోని కల్లూరు, సత్తుపల్లి, తల్లాడ, వేంసూరు, పెనుబల్లి మండలాల్లో 90 వేల రేషన్ కార్డుదారులు ఉన్నారని ఆర్డిఓ తెలిపారు. వేలిముద్రకు చివరి తేదీ అనేది లేదని ఆర్డిఓ తెలిపారు. వేలిముద్ర పెట్టనిచో రేషన్ కార్డు రద్దు కాదని, ఎవరి పేర్లు తొలగించరని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్డిఓ తెలిపారు.

# సర్వసభ్య సమావేశంలో గళమెత్తిన మహిళా సర్పంచ్

## గ్రామ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

ముదిగొండ, ప్రభాతవార్త :

తమ గ్రామంలో ఉన్నటువంటి ప్రజా సమస్యలను తక్షణమే తీర్చాలని శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగినటువంటి సర్వసభ్య సమావేశంలో అదికారులను ఖానాపురం సర్పంచ్ మాలోజి ఉష డిమాండ్ చేశారు. గ్రామంలో కరెంటు తీగలు అతి ప్రమాదకరంగా ఇళ్ళపై ఉండటమే కాక కిందికి ఉండటం వలన పిల్లలు పట్టుకునే ప్రమాదం ఉందని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన ఫలితం ఉండటం లేదని, ప్రమాదం జరిగించాక అధికారులు స్పందించరా...? అంటూ సర్పంచ్ మాలోజ్ ఉష, విద్యుత్ ఏఈని





ప్రశ్నించింది. స్పందించిన వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్బంగా వల్లబి ఎంపీటీసీ బిచ్చల బిక్షం మాట్లాడుతూ.... మీ సేవలో సదరం స్లాట్ ఒకటి కంటే ఎక్కువ బుక్ కావడటం లేదని సర్వర్ 10నిమిషాల నుండి 15నిమిషాల వరకు ఉంటుందని తర్వాత స్లాబ్ బుక్ కావట్లేదని గంటల తరబడి మీ సేవ ముందు పడిగాపులు కాసిన దివ్యాంగులకు నిరాశ ఎదురవుతుందని, మండల వైద్య దృష్టికి తీసుకుపోగా అది తన పరిధిలోది కాదని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని సమాదానం చెప్పారు. ఈ సర్వాసభ సమావేశంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాస్, జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, ఎంపీవో సూర్యనారాయణ, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వచ్ఛత కోసం, ఎన్ఎస్ఎస్ విద్యార్ధులు శ్రమదానం

ముదిగొండ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపల్ వాసిరెడ్డి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దేశ స్వచ్ఛత కోసం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల నుండి ముదిగొండ బస్టాండ్ వరకు వీధుల వెంట ఉన్న ప్లాస్టిక్ కవర్లు, చెత్తను తొలగించారు. ప్రజలకు అపరిశుభ్రత వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కల్పిస్తూ, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోధకాలు... వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్బంగా ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను, పర్యావరణాన్ని కాపాడటంలోభాగస్వాములై పరిశుభ్రభారత్‌ను నిర్మించు



కోవానల్నారు. అనంతరం ముదిగొండ సెంటర్‌లో మానవహారం నిర్వహించి, స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మోదుగు వెంకట్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి పాఠశాలలో స్వచ్ఛత హీ సేవా



కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలలో భాగంగా కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాధమికోన్నత పాఠశాలలో పరిసరాలను శనివారం పరిశుభ్రం చేశారు.ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని, మన చుట్టూ ఉన్న పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని గరిడేపల్లి గ్రామ సర్పంచ్ దారావత్ రాంజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు ఈ సందర్బంగా కోరారు.పాఠశాలలోని విద్యార్థులకు పాటలు, సాంస్కృతిక పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.దేవాసింగ్, ఎస్.నాగిరెడ్డి, పంచాయితీ సెక్రటరీ మాలోత్ రాజ్‌కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలకు నేమ్‌బోర్డులు

కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆధ్వర్యంలో పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం, నర్సరీలకు నేమ్‌బోర్డులను శనివారం ఏర్పాటు చేశారు. పంచాయితీని హరిత,అభివృద్ధి,ఆదర్శంగా నిలపడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు సర్పంచ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెరువుమాధారంలో ఉచిత వైద్య శిబిరం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

అక్టోబర్ ఒకటవ తేదీ ఉదయం 9గంటలకు చెరువుమాధారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత వైద్య శిభిరంను నిర్వహించనున్నట్లు స్దానిక భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాదు, ప్రధాన కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల చిన్న లింగస్వామి శనివారం నేలకొండపల్లిలో విలేకరులకు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరం క్యాంప్ చైర్మన్‌గా మచ్చా రఘుపతిరావు, వైస్‌చైర్మన్‌గా గెల్లా జగన్‌మోహన్‌రావు వ్యవహరిస్తారు. ఈ ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ నాయకులను అరెస్టు అమానుషం

కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులను ప్రభుత్వం పోలీసుల చేత ఐటి మంత్రి కెటిఆర్ ఖమ్మంజిల్లా పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్ట్ చేయడం అమానుషమని మండల కాంగ్రెస్ కమిటి ఆదివారం పేర్కొంది.అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించింది.కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.మోసపూరితమైన హామీలతో 2సార్లు ముఖ్యమంత్రి పదవిని చేజిక్కించుకున్నారని, ఇలాంటి మోసాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు.మంత్రి కేటీఆర్ ఖమ్మం వచ్చి సభ పెట్టాల్సిన అవసరం ఏముంది...? ఖమ్మంకి చేసింది ఏమీ లేదు...? ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని గుర్తు చేశారు.వారికి తగిన బుద్ది చెప్పే సమయం దగ్గరలోనే ఉన్నదని, ఇకనైనా అబద్దపు హామీలు మానేయండి.... లేకుంటే చాలా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు .ప్రజలకు మంచి చేస్తే, ఇలా ఆక్రమంగా ప్రతిపక్ష నాయకులను అప్రజాస్వామ్యంగా అరెస్టు చేయడం ఎందుకని టీఆర్ఎస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది చెప్పడం ఖాయం అన్నారు.అక్రమంగా అరెస్టు అయిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, కామేపల్లి సర్పంచ్ అజ్మీర అర్జున్, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలునాయక్, మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకటనర్సయ్య, లింగాల గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుమల్ల బుచ్చయ్య, కొర్ర రాములు, తంగిలపల్లి తిరుపతయ్య, నల్లమోతు మురళి, యువజన కాంగ్రెస్ నాయకులు గండు సాగర్, మాలోతు ప్రేమ్‌కుమార్, బానోతు రమేష్, గుగులోతు చంద్రు పాల్గొన్నారు.




## ముందస్తుగా బిజేపి, కాంగ్రేస్ నేతల అరెస్టు





నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కేటిఆర్ ఖమ్మం పర్యటనను పురస్కరించుకుని నేలకొండపలి ్ల మండలం లోని బిజెపి, కాంగ్రేస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులను శనివారం ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. బిజెపి పార్టీకి చెందిన మండల బిజెపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీపుద్దీన్, మండల బిజెపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, రామావత్ దేవాలను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అలాగే, మండల కాంగ్రేస్ పార్టీకి చెందిన నేలకొండపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు బోయిన వేణు, సూరేపల్లి రవి, గట్టిగుండ్ల విజయ్, పగిడిమర్రి అజయ్, దేవపొంగు నాగరాజు, గట్టిగుండ్ల తిరుపతిరావు, నరేందర్, వీరబాబు, సురేందర్, నాగరాజు, భూచక్రవర్తిలను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా తమను పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని బిజెపి, కాంగ్రేస్ నాయకులు వ్యాఖ్యానించారు. ఈ అక్రమ అరెస్టులను ఖండించాలని వారు చెప్పారు.

## ప్రభుత్వ పధకాలలో రాజకీయ జోక్యం నివారించాలి



నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దళితబందు, బిసిబందు పధకాలలో అధికార పార్టీ నాయకుల రాజకీయ జోక్యం నివారించాలని సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ జనరల్‌బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ అర్హులైన దళితులు, బిసిలకు దళితబందు, బిసిబందు పధకాలను మంజూర్ చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పధకాలలో పారదర్శకత లోపించిందని ఆయన అన్నారు.

రైతురుణ మాఫీని పూర్తి స్దాయిలో అమలు చేయాలని ఆయన చెప్పారు. పాలేరు పాతకాలువకు నిరంతరాయంగా సాగునీరు సరఫరా చేసి ఎండిపోతున్న వరి, చెరకు, మిర్చి, పత్తి పంటలను కాపాడాలని ఆయన చెప్పారు. గృహలక్ష్మీ పధకంకు అర్హులైన పేద లబ్దిదారులను ఎంపిక చేసి రూ.5లక్షలు మంజూర్ చేయాలని, ఇళ్ళ స్దలాలు, రేషన్‌కార్డులు, ఫెన్షన్‌లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. సమస్యల పరిష్కారం కోసం ఆంధోళన చేస్తున్న ఆశ వర్కర్‌లకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు సిపిఎం పార్టీ తరుపున ఆయన మద్దతును, సంఘీభావంను తెలిపారు. ఈ సమావేశంలో మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, రచ్చ నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, భూక్య కృష్ణ, కట్టెకోల వెంకటేశ్వర్లు, శీలం అప్పారావు, సిరికొండ ఉమామహేశ్వరి, దేగల వెంకటేశ్వరరావు, మారుతి కొండలరావు, శివరాజు, కేవిచారి, దండా సూర్యనారాయణ, మున్నంగి లక్ష్మీ, మారుతి సూర్యనారాయణ, చింతలపాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అసమ్మతి గళాన్ని సీఎంకు వివరిస్తా

-సమన్వయంతో అందురూ ముందుకెళ్లండి
-మీ సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం
-అసమ్మతి వర్గానికి మంత్రి హరీశ్‌రావు హామీ
-హరిసింగ్‌కు మంత్రి హరీశ్‌రావు ఫోన్





**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియకు వ్యతిరేకంగా అసమ్మతి వర్గం తమ సమస్యలను శుక్రవారం హైదరాబాద్‌కు తరలివెల్లి మంత్రి హరీశ్‌రావుకు విన్నవించారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారు జాము వరకు మంత్రి హరీశ్‌రావుకు అసమ్మతి నేతలు నేరుగా మంత్రికి ఎమ్మెల్యే భర్త హరిసింగ్ నుంచి తాము ఎద్కొంటున్న సమస్యలను ఒక్కరొక్కరుగా నేరుగా మంత్రికి తెలియపరి చారు. అంతకంటే ముందు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంపి కవిత, ఎమ్మెల్సీ తాత మధులతో సమావేశమైన అసమ్మతి నేతలు తమ ఆవేదనను అసమ్మతికి గల కారణాలను విన్నవించినట్లు సమాచారం. అనంతరం మంత్రి హరీశ్‌రావు నివాసంలో సుదీర్ఘకాలంగా సాగిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు అసమ్మతి నేతలతో మాట్లాడారు. అసమ్మతి గళాన్ని సీఎం దృష్టికి తీసెకెళ్తానని మీరు ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా అందరూ సమన్వయంతో కలికట్టుగా ముందుకెళ్లాగా సమస్యను పరిష్కరస్తామని హామీ ఇచ్చినట్లు అసమ్మతి వాదులు పేర్కొం టున్నారు. అంతే కాదు అసమ్మతిని సమ్మతించుకునే బాధ్యత ఎమ్మెల్యేదేనని మరోమారు ఈ సమస్య హైదరాబాద్‌కు రాకుండా చూస్తామని అలాకాని పక్షంలో మీ డిమాండ్లను పరిగణలోకి తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఏది ఏమైనా ఎన్నికల సమయంలో పార్టీకి నష్టం వాటిల్లకుండా సమన్వయంతో ముందుకెళ్లాలని అసమ్మతి నేతలకు సూచించనట్లు తెలుస్తోంది. మరో పది పదిహేను రోజుల్లో మళ్లీ పిలుస్తానని అంతవరకు వేచిఉండాలని అసమ్మతి నేతలకు సూచినట్లు సమాచారం. ఇదిలా ఉండగా అసమ్మతి నేతలతో హరీశ్‌రావు సమావేశమైన సమయంలో ఎమ్మెల్యే హరిప్రియ సైతం అక్కడే పై అంతస్తులో ఉండటం గమనార్హం.

**హరిసింగ్‌కు మంత్రి హరీశ్‌రావు ఫోన్..**

అసమ్మతి నేతల గళాన్ని విన్న మంత్రి హరీశ్‌రావు వెంటనే ఎమ్మెల్యే భర్త హరీశ్‌రావుకు ఫోన్ చేసి మాట్టాడినట్లు సమాచారం. ఇంత పెద్దఎత్తున అసమ్మతి ఉంటే ఎన్నికల్లో ఎలా ముందుకెళ్తావు... ఇంత మంతి నాయకులు హైదరాబాద్ వరకు వచ్చి మీకు వ్యతిరేకంగా మీరు పెడుతున్న ఇబ్బందులను వివరిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉండబోతుందో అర్థం చేసుకోవాలని సూచించి నట్లు సమాచారం. అసమ్మతి నేతలందిని కలసి సమన్వయ పరుచుకుని ముందుకు కెళ్లాలని లేకుంటే సమీకరణాలు మారకతప్పవని అన్నట్లు అసమ్మతి నేతలు పేర్కొంటున్నారు. మంత్రులమైన మేమే దండాలు పెట్టి నియోజకవర్గంలో ముందుకెళ్తున్నామని మీరు అసమ్మతి అన్న మాట మరోమారు రాకుండా ఎలా సమన్వయ పర్చుకుంటారో మీఇష్టమని అన్నట్లు సమాచారం. మరో మారు తమ దృష్టికి అసమ్మతి అనే మాట వనబడకూడదని ఆదిశగా ముందుకు సాగాలని ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అంరిని కలుపుకోపోలాన్నారని అసమ్మతి నేతలు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఇల్లెందు అసమ్మతి సెగ మున్ముందు కొనసాగేనా లేక మరింత అగ్గిరాజేసుకునేనా అన్న విషయం మున్ముందు వేచి చూడాల్సిందే.



## ఓటుహక్కు ప్రాథమిక హక్కు

### సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:**



ఓటుహక్కు ప్రాథమిక హక్కు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో అన్ని పరిశ్రమల అధికారులు, యూనియన్ నాయకులతో ఓటుహక్కు నమోదు, వినియోగం తదితర అంశాలపై ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. 01.01.2023 నాటికి 18 సంవత్సరాలు నిండే యువ ఓటర్లు అందరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదు చేసుకోవాలని చెప్పారు. పరిశ్రమల్లో ఉద్యోగులకు ఓటుహక్కు ప్రాముఖ్యతను తెలియజేసేందుకు విస్త్రతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్‌రాజు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సీతారాం, సింగరేని జీఎం బసవయ్య, కేటీపీఎస్ సీఈలు వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావు, నవభారత్ డీజీఎం శంకరయ్య, ఐటీసీ పీఎస్ పీడీ హరిప్రసాద్ పాల్గొన్నారు.

# సింగరేణిలో 2266 మంది బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ

- ఉత్తర్వులు జారీ చేసిన డైరెక్టర్ (పా) బలరాం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న 2266 మందికి సంస్థ తీపి కబురు అందించింది. ఏడాదిలో భూగర్భ గనుల్లో కనీసం 190 రోజులు పనిచేసిన వారికి, ఉపరితల గనులు, విభాగాల్లో కనీసం 240 రోజులు పనిచేసి బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శనివారం సంస్థ సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు డైరెక్టర్ (పా) బలరాం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ నుంచి వీరందరినీ జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తున్నట్లు ఆదేశాలిచ్చారు. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. గతంలో బదిలీ వర్కర్లుగా ఉద్యోగంలో చేరిన కార్మికులు జనరల్ మజ్దూర్లుగా గుర్తింపు రావడానికి కనీస మస్టర్లు ఉన్నప్పటికీ ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. కాగా సీఎం కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు 2017 నుంచి ఇప్పటి వరకు జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ వస్తోంది. తొలిసారిగా 2017 అక్టోబర్‌లో ఒకేదఫా 2718 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా గుర్తించింది. అనంతరం ప్రతీ ఏడాది కనీస మస్టర్లు పూర్తి చేసిన వారందరినీ జనరల్



మజ్దూర్లుగా గుర్తిస్తూ రెగ్యులరైజ్ చేస్తోంది. కాగా డిసెంబర్ 31, 2022కు ముందు సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరిన వారిలో కనీసం 190/240 మస్టర్ల అర్హత కలిగిన వారందరికీ ఇప్పుడు జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరించింది. దీంతో 2017 నుంచి ఇప్పటి వరకు జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయిన వారి సంఖ్య 13,981కి చేరింది. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ప్రక్రియలో ఉద్యోగంలో చేరిన ప్రతీ ఒక్కరినీ తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తుంది. కారుణ్య నియామక ప్రక్రియలో సింగరేణిలో చేరిన దాదాపు 16 వేల మంది వారసులలో ఎక్కువ మంది మంచి విద్యార్హతలు కలిగి ఉన్నారు. ఇటువంటి వారు జనరల్ మజ్దూర్లుగా గుర్తింపు పొందడం వల్ల కంపెనీ తరచూ నిర్వహించే ఇంటర్నల్ పరీక్షల్లో తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగాలను పొందే సదవకాశం ఏర్పడుతుంది.

**- క్రమశిక్షణతో పనిచేసే వారికే మంచి గుర్తింపు: డైరెక్టర్ బలరాం**

ఒకేసారి 2266 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరించిన అనంతరం డైరెక్టర్ (పా) బలరాం ఒక ప్రకటన చేస్తూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరంగా భావించాలని, ఆ విధంగా క్రమశిక్షణతో విధులకు హాజరవుతూ కనీస మస్టర్లు సాధించిన అందరినీ జనరల్ మజ్దూర్లుగా గుర్తించడం జరిగిందని, వారందరికీ అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సింగరేణిలో బాగా పనిచేసే వారికి ఎప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందన్నారు. గతంలో జనరల్ మజ్దూర్లుగా ఎంపికైన అనేక మంది మరింత శ్రద్ధగా పనిచేస్తూ కంపెనీ నిర్వహించిన ఇంటర్నల్ పరీక్షల్లో పాలొనగని పదోన్నతులు సాధించారని అన్నారు. కనుక ప్రతీ ఒక్కరూ విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని, సంస్థ ఉన్నతితో పాటు మంచి లాభాలు, ఇన్సెంటీవ్‌లు అందుకోవాలని పిలుపునిచ్చారు. మొత్తం 2266 మంది జనరల్ మజ్దూర్లుగా గుర్తింపబడగా వీరిలో శ్రీరాంపూర్ ఏరియాలో 677 మంది, ఆర్జీ1 ఏరియా నుంచి 522 మంది, ఆర్జీ3 ఏరియా, అడ్రియాలా ప్రాజెక్టు నుంచి 323 మంది, భూపాలపల్లి నుంచి 274 మంది, మందమర్రి నుంచి 261, మణుగూరు నుంచి 79 మంది, రామగుండం2 నుంచి 51 మంది, బెల్లంపల్లి ఏరియా నుంచి 32 మంది, ఇల్లెందు, కార్పోరేట్ నుంచి 19 మంది చొప్పున ఎంపిక కాగా కొత్తగూడెం నుంచి 9 మంది రెగ్యులరైజ్ అయ్యారు.

## మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి III శాతం నమోదు

- ఏరియా జీఎం దుర్గం రామచందర్




**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసం 111 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయం లోని కాన్ఫిరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 8,88,500 లక్షల టన్నులకు గాను 9,89,464 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. మణుగూరు ఏరియా నుండి 9,60,777 లక్షల టన్నుల బొగ్గును రవాణ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏరియాలో 14లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ వెలికితీత లక్ష్యానికి గాను 8.98 లక్షల క్యూబిక్ మీటర్లు తీయడం జరిగిందన్నారు. మణుగూరు ఏరియాలో సెప్టెంబర్ మాసంలో 595 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, కేపీయూజీ ఏజెంటు వీరభద్రరావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావ్, డాక్టర్ శేషగిరిరావు, సింగు శ్రీనివాస్, అబ్దుల్ షబ్బీరుద్దీన్‌లు పాల్గొన్నారు.